# శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర.



## ప్రార్థన

శ్లో॥ సదానింబ వృక్షస్య మూలాధివాసాత్
సుధాస్రావిణ్యం తిక్తమప్య ప్రియంతం ।
తరుం కల్ప వృక్షాధికం సాధయంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్ ॥

శ్లో॥ సదా కల్పవృక్షస్య తస్యాధిమూలే
భవద్భావ బుధ్యా సపర్యాది సేవాం ।
నృణాం కుర్వతాం భుక్తి ముక్తి ప్రదంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్ ॥

## శ్రీ సాయినాథుని ఏకాదశ సూత్రములు

1, శిరిడీ ప్రవేశమే సర్వ దుఃఖ పరిహారము.
2, ఆర్తులైననేమి, నిరుపేదలైననేమి, శిరిడీ ప్రవేశమొనరించునంతనే సుఖ సంపదలందగలరు.
3, ఈ భౌతిక దేహానంతరము సైతము నేనప్రమత్తుడనే.
4, నా భక్తులకు రక్షణము నా సమాధి నుండియే వెలువడును.
5, సమాధి నుండియే నా సర్వకార్యములూ నిర్వహింతును.
6, సమాధి నుండియే నా మనుష శరీరము మాటలాడును.
7, నన్నాశ్రయించిన వారిని, నన్ను శరణుజొచ్చిన వారిని నిరంతరమూ రక్షించుటయే నా కర్తవ్యము.
8, నాయందెవరి దృష్టి గలదో వారియందే నా కటాక్షము గలదు.
9, మీ భారములను నా పైపడవేయుడు. నేను మోసెదను.
10, నా సహాయమును గానీ, సలహాను గానీ కోరిన తత్క్షణమే ఒసంగెదను.
11, నా భక్తులకు గృహములందు 'లేమి!' అను శబ్దము పొడసూపదు.

ఓం శాంతిః శాంతిః శాంతిః

## శ్రీసాయిబాబా జీవిత చరిత్రము

### ఉపోద్ఘాతము

### ప్రస్తుత గురు చరిత్ర.

మ హారాష్ట్ర దేశము లోని వారందరికీ ప్రసిద్ధికెక్కిన గురు చరిత్ర తెలిసియే వున్నది. దేశమంతటను దత్తాత్రేయ భక్తులు, దీనిని చదివెదరు. కొందరు దీనిని నిత్య పారాయణము చేసెదరు. దీనిని

PDF processed with CutePDF evaluation edition www.CutePDF.com

రచించినవారుసరస్వతీ గంగాధరుడు. ఇందులో శ్రీపాద శ్రీవల్లభస్వామి, శ్రీ నరసింహసరస్వతి స్వాములవారి, విలువలను
విచిత్ర చర్యలను వర్ణింపబడియున్నవి. వీరిద్దరు దత్తాత్రేయుని ముఖ్యావతారములు. మరాఠి గ్రంథములు వ్రాయుటలో నేర్పరియగు పాగాంకర్ అభిప్రాయము ప్రకారమే రెండవతారములు 14,15 శతాబ్దములలో వెలసెను. దత్తాత్రేయుని తదుపరి యవతారములు కూడ గలవు. అందులో ముఖ్యమైనవి నైజాము ఇలాఖా
లో మాణిక్య ప్రభువును, షోలాపూరు జిల్లాలో శ్రీ అక్కల్‌కోటకర్ మహారాజు గారు, తుట్టతుదకు అహమదు నగరు జిల్లాలోని శిరిడీ లోని శ్రీసాయిబాబాయును. బాబా 1918 వ సంవత్సరంలో సమాధి చెందిరి. శ్రీ అక్కల్ కోటకర్ మహారాజు అవతారము యొక్క పరంపరయే శ్రీ సాయిబాబా యని కొందరి భక్తుల నమ్మకం. అయిదవ అధ్యాయములో వేపచెట్టు కింద పాదుకలు స్థాపించిన కథయు, ఇరువదియారవ అధ్యాయములో హరిశ్చంద్రపితళే కథయు ఈ నమ్మకమును దృఢపరుస్తున్నవి.

పైన వివరించిన రెండు అవతారములు విచిత్ర లీలలు గురు చరిత్రమను గ్రంథమందు 53అధ్యాయ ములో సరస్వతీ గంగాధరుడెట్లు వర్ణించెనో, యట్లనే శ్రీ సాయిలీలను శ్రీ గోవింద రఘునాథ్ ఉరఫ్ అన్నా సాహెబు దాభోళ్కరు (హేమాడ్‌పంతు) అనువారు/ శ్రీ సాయి సచ్చరిత్రమును 53 అధ్యాయములలో వ్రాసినారు. కనుక నీ సాయి సచ్చరిత్రము ప్రస్థుత గురుచరిత్రయని చెప్పవచ్చును.

ఈ దిగువ వివరించిన వానిని, పై చరిత్రల గూర్చి జ్ఞప్తియందుంచుకొనవలెను.

1, గురుచరిత్రను వ్రాసిన వారు కన్నడము వారు. కాబట్టి వారికి మరాఠీ భాష బాగుగా తెలియకుండెను. అయినప్పటికీ వారి ఇష్ట దైవము ఆశీర్వాదము వల్ల మరాఠీ భాషలో ప్రసిద్ధికెక్కిన గొప్ప గ్రంథమును వ్రాయగలిగిరి. శ్రీసాయి సచ్చరిత్రము గ్రంథకర్త సుప్రసిద్ధ మరాఠీ రచయిత. వారు మహారాష్ట్ర దేశములోని అనేక యోగుల చరిత్రలను రాసి ఉన్నారు. ప్రసిద్ధి చెందిన ఏకనాథ భాగవతము వారి నిత్య పారాయణ గ్రంథము. జాగ్రత్తగా చదువు రానట్టివారా గ్రంథములోని విషయములు శ్రీసాయి సచ్చరిత్రములో చూడగలరు.

2, గురుచరిత్ర ముఖ్యముగా కర్మకాండపై ఆధారపడి ఉండుటచే దానిని బోధపరుచుకొనుట బహు కష్టము. దాని ఆచరణలో పెట్టుట మరింత కష్టము. దత్తాత్రేయుని ముఖ్య శిష్యులు గూడా దానిని ఆచరణ లో పెట్టలేకున్నారు. శ్రీసాయి సచ్చరిత్ర విషయము అట్టిది కాదు. అందులోని విషయములు తేట తెల్లములు. మిక్కిలి సామాన్యమైనవి. ఇందులో చెప్పిన వానిని అందరు సులభముగా గ్రహించి ఆచరణలో పెట్టగలరు.

3, గురుచరిత్రలో వర్ణించిన విషయములు జరిగిపోయిన నూరేండ్లకు అది వ్రాయబడెను. కానీ శ్రీ సాయి సచ్చరిత్రలోని కొన్ని లీలలు రచయిత స్వయముగా చూచెను. రచయిత బాబా లీలలను టూకీగా వ్రాసుకొని శ్రీసాయి బాబావారి అనుమతి పొంది, వారి ఆశీర్వాదముతో ఈ గ్రంథమును ప్రారంభించెను. వారి

ఆజ్ఞానుసారము అక్కడక్కడ ముఖ్యమైన విషయములను టూకీగా వ్రాసి యుంచుకొనెను. 1918 వ సంవత్సరములో సాయిబాబా మహాసమాధి చెందిన వెంటనే, శ్రీసాయిలీల మాస పత్రికలో వారి చరిత్ర కొంచెముగా ప్రకటించెను. దీనిని 1923వ సంవత్సరములో ప్రారంభించి 1930 లో పూర్తి చేసెను. కనుక శ్రీ సాయి సచ్చరిత్రమను ప్రస్తుత గ్రంథము నమ్మదగినది. శిరిడీ లోని సాయిబాబాను చూడనివారీ గ్రంథమును
చదివినచో వారు శ్రీసాయిని చూచినట్లు భావించుకొని, దీనిని వరప్రసాదముగా భావించెదరు.

## రచయిత హేమాడ్ పంతు

శ్రీసాయి సచ్చరిత్రము అన్నాసాహెబు దాభోళ్కరు కూర్చెను. కానీ ప్రతి అధ్యాయమును చివరను శ్రీసాయి ప్రేరణచే హేమడ్ పంతు అని వ్రాసి ఉన్నది. కావున ఈ హేమడ్ పంతు ఎవరని చదువరులడుగ వచ్చును. అన్నాసాహెబు దాభోళ్కరు మొట్టమొదటి సారి శ్రీ సాయిబాబాను దర్శించినప్పుడు వారీ బిరుదును దాభోళ్కరుకు కరుణించిరి. ఎప్పుడు ఏ సంధర్భములో నీ బిరుదును అతనికి కరుణించిరో అను విషయము రెండవ అధ్యాములో రచయితయే చెప్పియున్నారు. అన్నాసాహెబు ధాభోళ్కరు జీవిత చరిత్ర ఈ దిగువ క్లుప్తముగా ఉన్నది.

గ్రంధరచయిత అగు ధాభోళ్కరు 1859వ సంవత్సరంలో బీద ఆద్య గౌడ బ్రాహ్మణ కుటుంబములో ఠాణా జిల్లాలోని కేళ్వేమాహిము నందు జన్మించిరి. వారి తాత తండ్రులు దైవభక్తి గలవారు. కుటుంబము బీదది అగుటచే ప్రాథమిక విద్య స్వగ్రామమందు అభ్యసించి, పూనాలో ఇంగ్లీషు 5వ తరగతి వరకు చదివిరి. వారి పరిస్థితులంత బాగుగా ఉండకుండుటచే వారు పై క్లాసులు చదువుట మానుకొనిరి. అప్పట్లో వున్న సర్కారు నౌకరీ పరీక్షలో ఉత్తీర్ణులై తన ఊరిలోనే బడి పంతులు ఉద్యోగములో ప్రవేశించిరి.

ఆ సమయము నందు కులాబా జిల్లాలోని మామలత్‌దారు గా నున్న సాబాజీ చింతామణి చిట్నీస్ అను వారు వీరి నైజమునుతెలివిని, సేవను చూచి మెచ్చుకొని తలాఠీయను గ్రామోద్యోగిగా నియమించిరి. తరువాత ఇంగ్లీషు గుమాస్తాగా వేసిరి. పిమ్మట మామలత్‌దారు కచేరిలో హెడ్ గుమస్తాగా నియమించిరి. కొంత కాలము జరిగిన పిమ్మట అడవి ఉద్యోగిగా నియమించిరి. కొన్నాళ్ళకు కరవు సంబంధపు పనులందు ప్రత్యేకోద్యోగి గా బ్రోచీ లో నియమించిరి. ఆ ఉద్యోగములో చేయవలసిన పనులను చక్కగా నెరవేర్చుట వలన 1901 వ సం//లో ఠాణా జిల్లాలో శాహాలో మామలత్‌దారుగా వేసిరి.1903వ సం//లొ
ఫస్టుక్లాసు రెసిడెంటు మేజిస్ట్రేటు
గా బాంద్రాలో నియమించిరి. వారచ్చట 1907 సం// వరకూ ఉద్యోగము చేసిరి. అప్పుడు వారిని ముర్బాడు, ఆనంద్, బోర్సదు లకు బదిలీ చేసిరి. తిరిగి 1910 సం// లో బాంద్రాలో రెసిడెంటు మేజిస్ట్రేటుగా నియమితులైరి.

ఈ సంవత్సరమందే శిరిడీకి పోయి బాబా దర్శనము చేయు భాగ్యము కలిగెను.
1916 వ సం//లో వారు ఉద్యోగము నుండి విరమించుకొనిన పిమ్మట కొన్ని నెలలవరకూ తాత్కాలిక ఉదో

్యగిగా నియమితులైరి. అది విరమించుకొన్న తత్క్షణమే సాయిబాబాకు హృదయపూర్వకముగా మహా సమాధి చెందువరకూ సేవ చేసిరి. బాబా సమాధి పిమ్మట మిక్కిలి చతురతతోనూ, నేర్పుతోనూ శిరిడీ శ్రీ సాయి సంస్థానమును, తాను 1923 వ సం॥లో మరణించు వరకునూ నడిపిరి. వారికి భార్య. కొడుకు. అయిదుగురు కుమార్తెలుండిరి. బిడ్డలకు తగిన సంబంధములు దొరికినవి. అందరు క్షేమముగా నున్నారు.

## ఓం శాంతిః శాంతిః శాంతిః

## సాయిబాబా ఎవరు?

సాయిబాబా యెవరు? అన్న ప్రశ్నకు మూడు విధములుగా సమాధానము చెప్పవచ్చును

.1, దీర్ఘాలోచన చేయకయే, విషయములను గూర్చిగానీ, మనుష్యులను గూర్చిగానీ అభిప్రాయము లను చెప్పు అభ్యాసము గల వారు సాయిబాబా ఒక పిచ్చి ఫకీరు అనియు వారు శిరిడీలోని శిధిలమైన పాడుపడిన ఒక మసీదులో ననేక సంవత్సరములు నివశించిరని, ఇష్టము వచ్చినట్లుగా మాట్లాడుచూ తమను చూచుటకై వచ్చిన వారి నుంచి ధనము దక్షిణ రూపముగా వసూలు చేయుచుండిరని చెప్పుదురు.

ఈ అభిప్రాయము తప్పు. అర్. ఎ. తర్ఖడ్ గారి స్నేహితుడొకరు బొంబాయి తిరిగి పోవునప్పుడు, బాబా సెలవు పుచ్చుకొను సమయమందు కంట తడి పెట్టుకొనెను. అతనితో బాబా యిట్లనెను. 'పిచ్చి వాని వలె ప్రవర్తించుచున్నావేమీ? నేను నీతో బొంబాయిలో లేనా?' ఆ స్నేహితుడిట్లు జవాబిచ్చెను.'నాకా వి షయము తెలియదు గానీ, మీరు బొంబాయిలో నాతోనున్నట్లు నాకనుభవము కలుగునట్లు చేయలేదు'

అందులకు బాబా ఇట్లు జవాబిచ్చెను.'ఎవరయితే బాబా శిరిడీలోనే ఉన్నాడని అనుకొందురో ' వారునిజముగా బాబాను గ్రహింపలేదని భావింపుము'

2, కొందరు సాయిబాబాను యోగి యనిరి. మహమ్మదీయులు బాబాను పీరులలో ఒకనిగా భావించిరి. హిందువులు బాబాను యోగులలో ఒకనిగా గ్రహించిరి. ప్రతి సంవత్సరమున శిరిడిలో జరుగు ఉత్సవములు నడుపు వారు బాబాను యోగి చూడామణిగా భావించెదరు.

ఈ అభిప్రాయము కూడా సరియైనది కాదు.

3, ఎవరైతే సాయిబాబాను నిజముగానూ, ప్రేమతోనూ, గ్రహించగలిగిరో వారు బాబాను భగవంతు ని అవతారముగా చూచుకొనుటయే గాక యిప్పటికీ వారట్లే భావించుచున్నారు. దీనికి దిగువ కొన్ని దృష్టాంతముల నిచ్చెదము.

1, బి. వి. నరసింహస్వామి గారు రచించిన 'బాబా సూత్రములు పలుకులు' అను గ్రంధమునకు పీఠికలో ' ఇందూరు హైకోర్టు జడ్జి గారు యమ్. బి. రేగే గారు ఇట్లు వ్రాసియున్నారు.

'బాబా సమాధి చెందక ముందే తమ వాక్కుల అనంత శక్తి వలననూ, పనుల వలననూ, మాటల వలననూ సాధకుని మార్గము ప్రకాశింపజేయుచుండెడి వారు. వారి నశించిన శరీరము మాయమైపోయినది.

కానీ దానిలో నుండు 'బాబా' మాత్రము ఇప్పటికిని అనంత శక్తివలె నిలచి వారు సమాధి చెందక ముందు. భక్తులకు తోడ్పడినట్లే ఇప్పటికి నిశ్శబ్దముగా వారినే ఆశ్రయించు అసంఖ్యాకులగు భక్తులకు సహాయ పడు చున్నారు.

2, బి. వి. నరసింహస్వామి గారు రచించిన 'భక్తుల అనుభవములు' అను పుస్తకములో మొదటి పేజీలోని ఉత్తరహిందుస్థానము లోని హైకోర్టు జడ్జిగారిట్లు వ్రాశారు.

'నేను సాయిబాబాను సృష్టి స్థితి లయ కారకుడిగా భావించెదను. 1918 సం॥ లో వారు మహా సమాధి చెందక ముందు నేనట్లు భావించితిని. ఇప్పటికీ వారు నేనట్లే భావించుచున్నాను. నాకు మాత్రము వారు సమాధి చెందినట్లు లేదు. ఇప్పటికినీ వారున్నారని చెప్పగలను'

నా అభిప్రాయము ఏమన, వారిని వారించునది ఏదియూ లేదు. వారు మాతో కలిసి ఉన్నప్పుడు వారికి మానవ శరీరము ఉండెను. కానీ ఒక్కొక్కప్పుడా విషయమును మా జ్ఞప్తికి తెచ్చుచుండెడి వారు. వారిలో నున్న యనంతశక్తి మాత్రము మా ముందర నిలిచిపోయినది. వారిని మానసిక ప్రతి బింబము వలె భావించితిమి. తమ్ము శాశ్వతమైన దాని యొక్క, అశాశ్వతమైన దాని యొక్క సరియైన సమ్మేళనము గా భావించి అశాశ్వతమైన మానవ దేహము ఒక్కొక్కప్పుడు మా ముందర అగుపడునట్లు చేయుచుండి రని భావించెదను. ఇప్పుడు శరీరమును విడుచుటచే శాశ్వతమైన శక్తియే సాయిబాబా వలె నిలిచియున్నది.

3, బి. వి. నరసింహస్వామి గారిచే రచించిన 'భక్తుల యనుభవములు' అను గ్రంథములో 19-20 పుటలలో ఆచార్య జి. జి. నార్కే (యం. ఏ, యం యస్.సి. పూనా ఇంజినీరింగ్ కాలేజీ) యిట్లు చెప్పినారు.

'ఇంటి వద్ద నిత్యమూ నేను పూజించు గృహ దేవతలు మధ్య సాయిబాబా నొకరుగా నుంచితిని. సాయిబాబా భగవంతుడు. అతడు సామాన్య సత్పురుషుడు కాడు. మా మామగారగు బుట్టీ, నా తల్లి సాయి బాబాకు గొప్ప భక్తులై వారిని భగవంతుని వలే పూజించే వారు.

నేను కొత్తగా శిరిడికి పోయినప్పుడు హారతి సమయములో సాయిబాబా మిక్కిలి కోపోద్దీపితులై ఉండెను. అకారణముగా వారు కోపించుచు, శపించుచూ,
భయపెట్టుచుండిరి. అతడు పిచ్చివాడా? ఏమని, నేను సంశయించితిని. అట్టి ఆలోచన నా మనస్సుకు తట్టెను. మాములుగా హారతి పూర్తియాయెను. ఆనాటి సాయంకాలము నేను బాబావారి పాదములను, కాళ్లను ఒత్తుచుండిని. నేను వెంటనే బాబా నా తలను దువ్వుచూ నిట్లనెను 'నేను పిచ్చివాడను కాను' ఎంత యాశ్చర్యము!! నా హృదయంలో వున్న దానిని గ్రహించుచున్నారు.

వారికి తెలియకుండా నా మనము ఏ రహస్యములనూ ఉంచజాలదు. వారు నా అంతర్యామి- నాయాత్మ యొక్క అంతరారత్మని అనుకొంటిమి. అటు పిమ్మట వారి యంతర్యామిత్వమునుగూర్చియు నాకనేక నిదర్శనములు కలిగెను. వారు నాతో మాట్లాడునప్పుడు నా హృదయములో కూర్చుండి, మట్లాడువాని వలె మాట్లాడిరి. నా హృదయములో గల యాలోచనలను, కోరికలను గ్రహించు చుండెడివారు. వీరు నాలోనున్న భగవంతుడు. వీరే భగవంతుడని నిశ్చయించుటలో నాకెట్టి సంకోచమూ లేకుండెను. ఒకొ క్కప్పుడు వారిని నేను పరీక్షించుచుంటిని. ప్రతీ పరీక్షలో వారు సర్వజ్ఞులనియు, వారి యిచ్ఛానుసారము సర్వమునూ నడిపించెదరను ఒకే ఒక నమ్మకము కలుగుచుండెను.

4, ఆర్. బి. యమ్. డబ్ల్యు. ప్రధాన్ వ్రాసిన 'శిరిడి సాయిబాబా' అను గ్రంథమునకు ఉపోద్ఘాతములో గౌరవనీయులును, అమరావతిలో ప్రశిద్ధికెక్కిన వకీలును అగు దాదాసాహెబు ఖాపర్డే యిట్లు చెప్పియు న్నారు.

ప్రతి వారి అంతరంగమందు గల ఆలోచనలన్నియూ తెలిసిన వాని వలె కాన్పించెను. వారి కోరికలను తీర్చుచూ సుఖమును కలగజేయుచుండెను. భూలోకమందు గల భగవంతుడను భావమును కలిగించుచుండెను.

5, దాసగణు మహారాజు తమ 'స్థవన మంజరి' యను స్థోత్రము నందు సాయిబాబాను ప్రపంచ సృష్టికర్తగాను, నిర్మలమైన అంతరాత్మ గానూ, నిత్య శాంతమూర్తిగానూ వర్ణించి యున్నారు.

6, హేమండ్‌పంతు తన సాయి సచ్చరిత్ర మొదటి అధ్యాయములో సాయిబాబాను వింత యోగిగా గో ధుమలు విసురువానివలెను వ్రాసెను. కానీ బాబాతో సంబంధము పెరిగిన పిమ్మట బాబాను భగవంతు డని, పరబ్రహ్మ స్వరూపుడని చెప్పియున్నారు.
7, శిరిడీ భక్తులందరూ ముఖ్యముగా 'మాధవరావు దేశ్‌పాండే వురఫ్ శ్యామా అను వారు బాబాకు మిక్కిలి భక్తులు. వచ్చిన భక్తులందరితో కలిసి మెలసి తిరుగు వాడు. ఆయనెల్లప్పుడూ బాబాను దేవాయని సంబో ధించు వాడు.

ఈ భక్తులందరి అభిప్రాయములను ఆమోదించి వారందరూ చెప్పినది యధార్థమనియు, శ్రీ సాయి యవతార పురుషుడనియు నమ్మెదరు.

## భగవంతుడు సర్వాంతర్యామి అను సిద్ధాంతము.

మన పూర్వ ఋషులు ఉపనిషత్ ద్రష్టలు. భగవంతుడు సర్వాంతర్యామి యను సిద్ధాంతమును కనిపెట్టిరి. బృహదారణ్యక, ఛాందోగ్య, కఠ, శ్వేతాశ్వర, ఉపనిషత్తులలో ప్రకృతి యంతయు, సర్వవస్తు సముదయమును జీవకోటితో సహా భగవంతుని రచననియు, అదియంతయు అంతర్యామిచే అనగా సర్వమునూ పరిపాలించు వానిచే వ్యాపింపబడి ఉన్నదనినయు వక్కాణించును. ఈ సిద్ధాంతమును

నిరూపణ చేయుటకు తగిన ఉదాహరణము శ్రీ సాయియే. ఎవరైనా చదివినచో నతడు తప్పక ఈ సిద్ధాంత మును నమ్మి, యధార్ధమయిన శ్రీ సాయిని గ్రహించగలడు.

ఓమ్ శాంతిః శాంతిః శాంతిః

## సాయిబాబా జీవిత చరిత్రము.

## మొదటి అధ్యాయము.

నమస్కారములు - - గోధుమలు విసిరిన కథ, దాని వేదాంత ప్రాముఖ్యత.

పూర్వ సాంప్రదాయం ప్రకారం హేమాడ్‌పంతు శ్రీసాయి సచ్చరిత్రను నమస్కారమలతో ప్రారంభించుచున్నారు.

1, ప్రప్రధమమున విఘ్నేశ్వరుని స్మరించుచూ ఆటంకములను తొలగించి యీ గ్రంథ పఠనమునుజయప్రదముగా సాగునట్లు వేడుకొనుచూ శ్రీ సాయినాథుడే శ్రీ గణేశుడని చెప్పుచున్నారు.

2, పిమ్మట శ్రీ సరస్వతీ దేవిని స్మరించు యమె తననీ గ్రంథ రచనమునకు పురికొల్పినందులకు నమస్కరించుచూ శ్రీ సాయి కూడా ఆమెలో ఒకరనియు,
తనే తన కథను పాడుచున్నారనియు చెప్పుచున్నారు.

3, తదుపరి సృష్టి స్థితి లయ కారకులగు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను ప్రార్ధించి, శ్రీ సాయి కూడా వారిలో ఒకరనియు, వారు గొప్ప గురువులనియు, వారు మనలను సంసారమను నదిని దాటించగలరనియు చెప్పుచుచున్నారు.

4, తరువాత తమ గృహ దేవతయగు నారాయణ అధినాథునకు నమస్కరించి, వారు కొంకణ దేశములో వెలసిరనియు, అ భూమిని పరశురాముడు సముద్రము నుండి సంపాదించినదనియు, చెప్పుచూ వారి కుటుంబము మూల పురుషుని స్తోత్రము చేసిరి.

5, అటు పిమ్మట వారి సగోత్రుడగు భరధ్వాజమునిని స్మరించెను. అదియుగాక, పలువురు మునుల ను యాజ్ఞవల్క్యుడు, భ్రుగువు, పరాశరుడు, నారదుడు, సనకసనందనాదులు, సనత్కరుడు, శుకుడు, శౌనకుడు, విశ్వామిత్రుడు, వశిష్టుడు, వాల్మీకి, వామదేవుడు, జైమిని, వైశంపాయనుడు, నవ యోగీంద్రు లను, ప్రస్తుత యోగీశ్వరులగు నివృత్తి, జ్ఞానదేవుడు, సోపాను, ముక్తాబాయి, జనార్ధన, ఏకనాథు, నామదె వు, తుకారామ్, కాన్హా, నరహరులను కూడా ప్రార్ధించెను.

6, తరువాత పితమహుడు సదాశివునకు, తండ్రి రఘునాథునకు, కన్న తల్లికి, చిన్నతనము నుండి పెంచి పెద్ద చేసిన మేనత్తకూ, తన జ్యేష్ట సోదరునకూ, నమస్కరించెను.

7, అటుపై చదువరులకు నమస్కరించి తన గ్రంథమును ఏకాగ్ర చిత్తముతో పారాయణము చేయుమని ప్రార్థించెను.

8, తుదకు తన గురువును, దత్తావతారమగు శ్రీ సాయిబాబాకు నమస్కరించి, వారిపై పూర్తిగా అధారపడి ఉన్నాడనని చెప్పుచూ, ఈ ప్రపంచము మిధ్యయనియు, బ్రహ్మయే సత్యమనియు, తనకు అనుభవము కలిగించు శక్తి వారికే కలదని చెప్పుచూ, ఈ ప్రపంచంలో ఏయే జీవులయందు పరమాత్ముడు నివశించుచున్నాడో వారలందరికీ నమస్కరించెను.

పరాశరుడు, వ్యాసుడు, శాండిల్యుడు, మొదలుగా గలవారు చెప్పిన భక్తి మార్గములను పొగిడి, వర్ణించిన పిమ్మట హేమడ్‌పంతు ఈ క్రింది కథను చెప్పుట ప్రారంభించెను.

1910 తదుపరి ఒకనాటి ఉదయమున నేను శిరిడీ మశీదులో వున్న శ్రీ
సాయిబాబా దర్శనము కొరకు వెళ్ళితిని. ఈ క్రింది విషయము గమనించి మిక్కిలి ఆశ్చర్యపడితిని. ముఖ ప్రక్షాళనము చేసుకొని వెంటనే బాబా గోధుమలు విసురుటకు సంసిద్ధుడగుచుండెను. వారు నేలపై గోనె పరచి, దానిపై తిరగలి ఉంచిరి.
చేటలో కొన్ని గోధుమలను పోసుకొని, కఫనీ (చొక్కా) చేతులు పైకెత్తి పిడికెడు చొప్పున గోధుమలను తీసుకొని వేసి విసురుచుండెను. అది చూచి నాలో నేను 'ఈ గోధుమ పిండిని బాబా ఏమి చేయును? అతడెందులకు విసురుచుండెను వారు భిక్షాటనముచే జీవించువారే! వారికి విసురుటతో ఏమి నిమిత్తము? వారికి నిల్వ చేయవలసిన అగత్యము లేదే!' యని చింతించితిని. అచ్చటకు వచ్చిన మరి కొంతమంది కూడానిట్లే యాశ్చర్యమగ్నులయిరి.

కానీ మాలోనెవరికి గూడ బాబాను ప్రశ్నించుటకు కూడా ధైర్యము చాలకుం డెను. ఈ సంగతి వెంటనె గ్రామములో వ్యాపించెను. ఆబాల గోపాలము ఈ వింతను చర్యను చూచుటకై బాబా వద్ద గుమిగూడిరి. ఏలాగుననో నలుగురు స్త్రీలు సాహసించి మసీదు మెట్లెక్కి బాబాను ప్రక్కకు జరిపి వారే విసురుట సాగించిరి.

ఈ చర్యను చూచి బాబాకు కోపము వచ్చెను. కానీ వారి ప్రేమకు భక్తికి మిగుల సంతసించి చిఱునవ్వు నవ్వెను. విసురునప్పుడు స్త్రీలో తమలో తామిట్లనుకొనిరి 'బాబాకు ఇల్లు పిల్లలు లేరు. ఆస్తిపాస్తులు లేవు. వారిపై ఆధారపడిన వారూ లేరు. పోషించవలసిన వారెవరునూ లేరు. వారు భిక్షాటనముచే జీవించువారు కనుక వారికి గోధుమ పిండితో రొట్టె చేసుకొనుటకు నిమిత్తము లేదు. అట్టి పరిస్థితిలో బాబాకు గోధుమ పిండితో నేమి పని? బాబా మిగుల దయార్ద్ర హృదయుడగుటచే మనకే పిండిని పంచి పెట్టును కాబోలు' ఈ విధముగా మనమున వేర్వేరు విధముల చింతించుచూ పాడుచూ విసరుట ముగించి, పిండిని నాలుగు భాగములు చేసుకొని ఒక్కొక్కరు ఒక్కొక్క భాగము తీసుకొనుచుండిరి. ఇంత వరకూ శాంతముగా గమనించుచున్న బాబా లేచి కోపముతో వారిని తిట్టుచూ నిట్లనెను.

'ఓ వనితలారా! మీకు పిచ్చి పట్టినదా ఏమి? ఎవరబ్బ సొమ్మని లూటీ చేయుచుంటిరి? మీ వద్ద నుండి గో ధుమలు వాడుకొంటినా ఏమీ? ఏ కారణము చేత పిండిని గొనిపోవుటకు యత్నించుచున్నారు? సరే ఇట్లు చేయుడు! పిండిని తీసుకుని పోయి గ్రామపు సరిహద్దులపై చల్లుడు' ఈ సంగతి విని ఆ వనితలు ఆశ్చర్యమగ్నులయిరి. సిగ్గుపడిరి. గుసగుసలాడుకొనుచూ వారు ఊరు సరిహద్దులకు పోయి బాబా అజ్ఞానుసారము పిండిని చల్లిరి.

నేనిదంతయు జూచి శిరిడీ ప్రజలను బాబా చర్యను గూర్చి ప్రశ్నించితిని. ఊరిలోకలరా జాడ్యము గలదనియు, దానిని శాంతింపజేయుటకు అది బాబా సాధనమనియు చెప్పిరి. అప్పుడు వారు విసరినవి గోధుమలు కావనిరి. కలరా తగ్గెను. గ్రామములో ప్రజలందరూ సంతోషముతో నుండిరి. ఇదంతయూ వినిన నాకు మిక్కిలి సంతసము కలిగెను. దీని గూడార్ధమును తెలిసికొన కుతూహలము కలిగెను. గోధుమపిండికి కలరా జాడ్యమునకు సంబంధమేమీ? ఈ రెండింటికీ గల కార్యకారణ సంబంధమేమీ? ఒకటి ఒకదానినెట్లు శాంతింపజేసెను? ఇదంతయు అగోచరముగా తోచెను. అందుచే నేను తప్పక ఈ విషయములను గూర్చి వ్రాసి బాబా లీలలను మనసారా పాడుటకు నిశ్చయించుకొంటిమి. ఈ లీలలను జూచి ఇట్లు భావించుకొని హృదయానంద భరితుడనయితిని. ఈ ప్రకారముగా బాబా సచ్ఛరిత్రను వ్రాయుటకు ప్రేరేపణ కలిగినది.

అట్లే బాబా కృపా కటాక్షములచే గ్రంథము నిర్విఘ్నముగా జయప్రదముగా పూర్తియైనది.

## విసురుట - దాని వేదాంత భావము.

విసరులను గూర్చి శిరిడీ ప్రజలనుకొను రీతియే గాక దానిలో వేదాంత భావము కూడా కలదు.సాయిబాబ శిరిడీ యందు అరవై ఏండ్లు నివశించెను. ఈ కాలమంతయూ వారు విసురుచునే ఉండిరి. వారు నిత్యమూ కూడా విసురునది గోధుమలు కావు గానీ భక్తుల పాపములు. మనో విచారములు మొదలగునవి, తిరుగలి యొక్క క్రింది రాయిని కర్మ. మీది రాయి భక్తి. చేతితో పట్టుకొని పిండి జ్ఞానము జ్ఞానోదయము కోరికలను తుడిచివేయవలెను. అటు పిమ్మట త్రిగుణ రాహిత్యము పొందవలెను. అహంకారమును చంపుకొ నవలయును.

ఇవి వినగానే కబీరు కథ జ్ఞప్తికి వచ్చును. ఒక నాడు స్త్రీ ఒకతె తిరుగలిలో ధాన్యము వేసి విసురు చుండెను. దానిని కబీరు చూచి ఏడ్వసాగెను. వారి గురువగు నిపలిరంజనుడు కారణమడుగగా కబీరు ఇట్లు జవాబిచ్చెను. 'నేను కూడా అ ధాన్యము వలె ప్రపంచమను తిరుగలిలో విసరబడెదను కదా' యనెను.

నిపలిరంజనుడు ఇట్లు బదులు చెప్పెను.

'భయపడవద్దు. తిరుగలి పిడిని గట్టిగా పట్టుకొనుము. అనగా జ్ఞానమును విడవకుము. నేనెట్లు గట్టిగా పట్టి ఉన్నానో నీవు కూడా అట్లే చేయుము. మనస్సును కేంద్రీకరించుము. దూరముగా పొనీయకుము. అంత రాత్మను జూచుటకు దృష్టిని లోనికి పోనిమ్ము. నీవు తప్పక రక్షింపబడెదవు.

ఓం శ్రీ నమో సాయినాథాయ

శాంతిః శాంతిః శాంతిః

మొదటి అధ్యాయము .

సంపూర్ణము

# సాయిబాబా జీవిత చరిత్రము

## రెండవ అధ్యాయము

### గ్రంథ రచనకు ముఖ్య కారణము.

మొదటి అధ్యాయములో గోధుమలు విసిరి ఆ పిండిని ఊరి బయట చల్లి కలరా జాడ్యమును తరిమి వేసిన బాబా వి ంత చర్యను వర్ణించితిని. ఇదే గాక శ్రీ సాయి ఇతర మహిమలు విని సంతోషించితిని. ఆ సంతోషమేనన్నీ గ్రంథము వ్రాయుటకు పురికొల్పినది. అదేగాక బాబా గారి వింతలీలలు. చర్యలు మనస్సు కు ఆనందమును కలుగజేయును. అవి భక్తులకు బోధనలుగా ఉపకరించును. తుదకు పాపములను పోగొట్టును కదాయని భావించి వాటిని బాబా పవిత్ర జీవితమును, వారి బోధనలను వ్రాయ మొదలిడితిని.యోగీశ్వరుని జీవిత చరిత్ర తర్కమును న్యాయమును కాదు. అది మనకు సత్యము. అధ్యాత్మికమును నైన మార్గమును జూపును.

### పూనుకొనుటకు అసమర్ధతయు, ధైర్యము.

ఈ పనిని నెరవేర్చుటకు తగిన సమర్ధత కలవాడను కానని హేమాడ్‌పంతు అనుకొనెను.'నా యొక్క సన్నిహిత స్నేహితుని జీవిత చరిత్రయే నాకు తెలియదు. నా మనస్సే నాకు గోచరము కాకున్నది. ఇట్టి స్థితిలో యోగీశ్వరుని చరిత్రను ఎట్లు వ్రాయగలుగుదును? అవతార పురుషుల లక్షణముల నెట్లు వర్ణించ గలను? వేదములే వారిని పొగడలె కుండెను. తాను యోగియైనగానీ యోగి జీవితమును గ్రహింపజాలడు.

అట్టిచే వారి మహిమలను నేనెట్లు కీర్తించను? సప్త సముద్రముల లోతును గొలువవచ్చును. ఆకాశమును గుడ్డలో వేసి మూయవచ్చును. కానీ యోగీశ్వరుని చరిత్రను రాయుట బహు కష్టము. ఇది గొప్ప సాహస కృత్యమని నాకు తెలియును. నలుగురు నవ్వునట్లు అగుదునేమోనని భయపడి శ్రీ సాయీశ్వరుని అనుగ్రహము కొరకు ప్రార్ధించితిని.

మహారాష్ట్ర దేశములోని మొట్టమొదటి కవియు, యోగియూ యగు జ్ఞానేశ్వర మహారాజు యోగుల చరిత్రను వ్రాసిన వారిని భగవంతుడు ప్రేమించునని చెప్పియున్నారు. ఏ భక్తులు యోగుల చరిత్రను వ్రాయ కుతూహల పడెదరో వారు వారి కోరికలు నెరవేరునట్లు, వారి గ్రంథములు కొనసాగునట్లు చేయుటకు యోగులనేక మార్గములను అవలంబించెదరు.యోగులే యట్టి పనికి ప్రేరేపింతురు. దానిని నెరవేర్చుటకు భక్తుని కారణమాత్రునిగా నుంచి వారి వారి కార్యములను వారే కొనసాగించెదరు. 1700 శక సం॥లో మహీపతి పండితుడు యోగీశ్వరుల చరిత్రలను వ్రాయుటకు కాంక్షించెను. యోగులు అతని ప్రోత్సహించి, కార్యమును కొనసాగించిరి. మహీపతి నాలుగు గ్రంథములను వ్రాసెను. అవి భక్త విజయము, సంత విజయము, భక్త లీలామృతము సంత లీలామృతము అనునవి. ఇక 1800 శక సంవత్సరంలో దాసగుణ వ్రాసినవి భక్త లీలామృతము సంత కధామృతము ను మాత్రమే. ఆధునిక యోగుల చరిత్ర వీనియందు గలవు. భక్త లీలామృతములోని 31,32,33, అధ్యాయములందు సంత కథామృతములో ని 57వ అధ్యాయమందును సాయిబాబా జీవిత చరిత్రయు, వారి బోధనలు చక్కగా విశదీకరించబడినవి. శ్రీ సాయిబాబా అద్భుతలీలలు బాంద్రా నివాసియగు సావిత్రి బాయి రఘునాధ్ తేండూల్కర్ చే చక్కని చిన్న పుస్తకములో వర్ణతమైనవి. దాసగణు మహారాజు గారు కూడ శ్రీ సాయి పాటలు మధురంగా వ్రాసియున్నారు.

గుజరాతి భాషలో అమిదాసు భవాని మెహతాయనుభక్తుడు శ్రీ సాయి కథలను ముద్రించాడు. సాయినాథ ప్రభు అను మాస పత్రిక శిరిడీలోని దక్షిణ బిక్ష కథలను ముద్రించారు. ఇన్ని గ్రంథములుండగా ప్రస్తుత సచ్చరిత్ర వ్రాయుటకు కారణమేమైయుండును? దాని యవసరమేమిటి?యని ప్రశ్నించవచ్చును.

దీనికి జవాబు మిక్కిలి తేలిక. సాయిబాబా జీవితచరిత్ర సముద్రము వలె విశాలమైంది, లోతైనది. అందరు దీనియందు మునిగి భక్తి జ్ఞానములను మణులను తీసి కావలసిన వారికి పంచి పెట్టవచ్చును. శ్రీ సాయిబాబా నీతి బోధకమగు కథలు, లీలలు మిక్కిలి యాశ్చర్యము కలుగజేయును. అవి మనోవికలత పొందినవారికి విచారగ్రస్తులను శాంతి సమకూర్చి యానందము కలుగజేయును. ఇహపరములకు కావలసిన జ్ఞానమును బుద్ధిని ఇచ్చును. వె దములవలె రంజకములు వాంఛించు నవి అనగా బ్రహ్మైక్యయోగము. అష్టాంగ యోగ ప్రావీణ్యము, ధ్యానానందము పొందెదరు. అందుచే బాబాగారి యాత్మ సాక్షాత్కార ఫలితమగా పలుకులు, బోధనలు సమకూర్చుటకు పూనుకుంటిమి.
సాయిబాబాయే యీ కార్యమునకు నన్ను ప్రోత్సహించెను. నాయహంకారమును వారి పాదములపై నుంచి శరణంటిని. కావున నామార్గము సవ్యమైనదనియు బాబా యహపరసౌఖ్యములు తప్పక దయచేయుననియు నవి ్మయుంటిని.

నేను నా యంతట ఈ గ్రంథ రచనకు బాబా యనుమతిని పొందలేకుంటివి. మాధవరావు దేశపాండే ఉరఫ్ శ్యామా అనువారు బాబాకు ముఖ్య భక్తుడు. వారిని నా తరపున మాట్లాడుమంటిని. నా తరపున వారు బాబాతో నిట్లనిరి.'' ఈ అన్నా సాహెబు మీ జీవిత చరిత్రను వ్రాయ కాంక్షించుచున్నాడు. బిక్షాటనముచే జీవించు ఫకీరును నేను, నా జీవి తచరిత్రను వ్రాయనవసరములేదని యనవద్దు. మీరు సమ్మతించి సహాయపడినచో వారు వ్రాసెదరు. లేదా మీ కృపయే దానిని సిద్ధింపచేయును. మీ యనుమతి యాశీర్వాదము లేనిదే యేదియు జయప్రదముగా చేయలేము.

సాయిబాబా దీనిని వినినంతనే మనస్సు చెప్పదొడంగెను. "కథను, అనుభవములను, ప్రోగుచేయుమను. అక్కడక్కడ కొన్ని ముఖ్య విషయములను టూకీగా వ్రాయుమను. నేను వ్రాసి నా భక్తుల కోరికలు నెరవేర్చవలెను. వాడు తన యహంకారములను విడువవలెను. దానిని నా పాదములపైన బెట్టవలెను. ఎవరయితే వారి జీవితము లొ నిట్లు చేసేదరో వారికే నేను మిక్కిలి సహాయపడెదను. నాజీవిత చర్యల కొరకే కాదు, సాధ్యమైనంతవరకు వారి గృహకృత్యములందు తోడ్పడెదను. వాని యహంకారమును పూర్తిగా పడిపోయిన పిమ్మట అది మచ్చునకు కూడా లేకుండునప్పుడు నేను వాని మనస్సులో ప్రవేశించి నా చరిత్రను నేనే వ్రాసికొందును. నా కథలు బోధనలు విన్న భక్తులకు భక్తి విశ్వాసములు కుదురును . వారు ఆత్మ సాక్షాత్కారమును బ్రహ్మానందమును పొందెదరు. నీకు తోచిన దానినే నీవు నిర్ధారణ చేయుటకు ప్రయత్నించుకుము. ఇతరుల యభిప్రాయములను కొట్టివేయుటకు ప్రయత్నించకుము. ఏ విషయము పైనైనను కీడు ఎంచు విధానము కూడదు."

వివాదమునగానే నన్ను హేమాడ్ పంతు అను పిలుచుటకు కారణమేమో మీకు చెప్పెదనను వాగ్దానము జ్ఞప్తికి వచ్చినది. దానినే మీకు చెప్పబోవుచున్నాను. కాకా సాహెబు దీక్షిత్, నానాసాహెబు చాందోర్కరులతో నేనెక్కువ స్నేహముతో నుంటిని. వారు నన్ను శిరిడిపోయి బాబా దర్శనము చేయుమని బలవంతము చేసిరి. అట్లే చేసెదనని

వారికి నేను వాగ్దానము చేసితిని.

ఈ మధ్య నేదో జరిగినది. అది నా శిరిడీ ప్రయాణమునకు అడ్డుపడినది. లోనావాలాలో నున్న నా స్నేహితుని కొడుకు జబ్బుపడెను. నా స్నేహితుడు మందులు, మంత్రములన్నియు నుపయోగించెను గాని నిష్ఫలమయ్యెను. జ్వరము తగ్గలేదు. తుదకు వాని గురువును పిలిపించి ప్రక్కన కూర్చుండబెట్టుకొనెను. కాని ప్రయోజనము లెకుండెను. ఈ సంగతి విని "నా స్నేహితుని కుమారుని రక్షించలేనట్టి గురువు యొక్క ప్రయోజనమేమిటి? గురువు మనకు ఏమి సహాయము చేయలేనప్పుడు నేను శిరిడీయేలపోవలెను?" అని భావించితిని. తర్వాత యీ క్రింది విధముగా జరిగెను.

నానాసాహెబ్ చాందోర్కర్ ప్రాంత ఉద్యోగి. వసాయికీ పోవుచుండెను. ఠాణా నుండి దాదరుకు వచ్చి యిచ్చట వసాయీ పోవుబండి కొరకు కనిపెట్టుకొని యుండెను. ఈ లోగా బాంద్రా లోకల్ బండి వచ్చెను. దానిలో కూర్చుని బాంద్రా వచ్చి నన్ను పిలిపించి శిరిడీ ప్రయాణమును వాయిదా వేయుటవల్ల నా పై కోపించెను. నానా చెప్పినది, వినోదముగను సమ్మతముగాను ఉండెను. అందుచే నా రాత్రియే వెళ్ళి యిచ్చట మన్‌మాడ్ మెయిల్ కొరకు వేచి యుంటిని బయలుదేరునప్పుడు నేను కూర్చొని పెట్టేలోనికి సాయబొకడు తొందరగా వచ్చి నా వస్తువలన్నియూ జూచి యెక్కడకు పోవుచుంటివని నన్ను ప్రశ్నించెను. నా యాలోచన వారికి చెప్పితిని. వెంటనే బోరిబందరు స్టేషన్‌కు బోవలనియునని నాకు సలహా చెప్పెను. ఎందుకనగా మన్మాడు పోవు బండి దాదరులో నాగదనెను. ఈ చిన్న లీలయే జరగకుండినచో నే ననుకొనిన ప్రకారము ఆ మరుసటి ఉదయము శిరిడీ చేరలేకపోయెడివాడను. అనేక సందేహములు కూడా కలిగి యుండును. కాని యది యట్లు జరుగలేదు. నా యదృష్టవశాత్తు మరుసటి దినము సుమారు 9,10 గంటలలోగా శిరిడీ చేరితిని. నా కొరకు కాకా సాహెబు దీక్షిత్ కనిపెట్టుకొని యుండెను.

ఇది 1910 ప్రాంతములో జరిగినది. అప్పటికి సాఠే వాడ యొక్కటియే వచ్చు భక్తుల కొరకు పునర్మింపబడియుండెను. టాంగా దిగిన వెంటనే నాకు బాబాను దర్శించుటకు ఆత్రము కలిగెను. అంతలో తాత్యా సాహెబు మాల్కరు అప్పుడదే మసీదు నుండి వచ్చును. బాబా నవాడా చివరన ఉన్నారని చెప్పెను. =

ముట్టమొదట ధూళి దర్శనము చేయుమని సలహా యిచ్చెను. స్నానాంతరము ఓపికగా మరల చూడవచ్చుననెను. ఇది వినినతోడనే బాబా పాదములకు సాష్టాంగనమస్కారము చేసితిని. ఆనందము పొంగి పొరలినది. నానాసాహెబ్ చాందోర్కరు చెప్పినదానికి ఎన్నో రెట్లు అనుభవమైనది. నా సర్వేంద్రియములు తృప్తి చెంది యాకలి దప్పికలు మరచితిని. మనస్సుకు సంతుష్టి కలిగెను. నాకు శిరిడీ పోవలసినదని ప్రోత్సహించిన వారందరికి నేనెంతో ఋణపడినట్లుగా భావించితిని. వారిని నా నిజమైన స్నేహితులుగా భావించితిని. వారి ఋణమును నేను తీర్చుకొనలెను. వారిని జ్ఞప్తికి దెచ్చుకొని, వారికి నా మనస్సులో సాష్టాంగ నమస్కారము చేసితిని. మనలోనున్న యాలోచనలు మారిపోవును. వెనుకటి కర్మల బలము తగ్గును. క్రమముగా ప్రపంచమందు విరక్తి కలుగును. పూర్వజన్మకృతముచె నాకీ దర్శనము లభించినదనుకొంటిని. సాయిబాబా ను చూచినంతవరకు మాత్రము నీ ప్రపంచమతయూ సాయిబాబా రూపమును వహించెను.

## గొప్ప వివాదము

నేను శిరిడీ చేరిన మొదటి దినముననే నాకును బాలాసాహెబు భాటేకును గురువు యావశ్యకతను గూర్చి గొప్ప వివాదము జరిగెను. మన స్వేచ్ఛను విడిచి యింకొకరికి ఎందుకు లొంగియుండవలెనని నేను వాదించితిని. మన కర్మలను మనమే చేయుటకు గురువు యావశ్యకత ఏమి? తనంతట తానే కృషి చేసి మిక్కిలి యత్నించి జన్మ నుండి తప్పించుకొనవలెను. ఏమి చేయక సోమరిగా కూర్చునువానికి గురువేమి చేయగలడు? నేను స్వేచ్ఛ పక్షమును ఆశ్రయించితిని. భాటే యింకోక మార్గము బట్టి ప్రారబ్దము తరపున వాదించుచు" కానున్నది కాక మానదు. మహనీయులు కూడ నీ విషయములో నోడి పోయిరి. మనుజుడొౌటి తలంచిన భగవంతుడు వేరొకటి తలంచును. నీ తెలివి తేటలను అటుండనిమ్ము. గర్వముగాని యహంకారముగాని మీకు తోడ్పడవు" ఈ వాదన యొుక గంట వరకు జరిగెను. కాని యిదమిత్థమని చెప్పలేకుంటిమి . అలసిపోవుటచే ఘర్షణ మానుకొంటిమి. ఈ ఘర్షణ వల్ల నా మనశ్శాంతి తప్పింది. శరీర స్పృహ, అహంకారము లేకున్నచో వివాదమునకు తావులేదని నిశ్చయించితిని. వేయేల వివాదమునకు మూలకారణమహంకారము.

ఇతరులకు కూడ మేమే మసీదునకు పోగా బాబా కాకాను బిలిచి యిట్లడుగ దొడంగెను. "సాఠెవాడలోనేమి జరిగినది? ఏమిటి వివాదము? అది దేనిని గూర్చి? ఈ హేమాడ పంతు ఏమని పలికెను?

ఈ మాటలు విని నేను ఆశ్చర్యపడితిని. సాఠేవాడ మసీదునకు చాల దూరముగానున్నది. మా వివాదమునకు గూర్చి బాబాకెట్లు దెలిసెను. అతడు సర్వజ్ఞుడు అయుండవలెను. లేనిచో మా వాదననెట్లు గ్రహించును. బాబా మన యంతరాత్మ పైనధికారియై యుండవచ్చును.

## హేమాండ్ పంతు అను బిరుదునకు మూలకారణము

నన్నెందుకు హేమాండ్ పంతు అను బిరుదుతో పిలిచెను? ఇది హేమాద్రిపంతు అను నామమునకు మారుపెరు. దేవగిరి యాదవ వంశమునకు బుట్టిన రాజులను ముఖ్యమంత్రి హేమాద్రి పంతు. అతడు గొప్ప పండితుడు మంచి స్వభావము గలవాడు. మోడీ భాషనను కనిపెట్టినవాడు. క్రొత్త పద్ధతి లెక్కలను కనిపెట్టినవాడు. నేనావానికి వ్యతిరేకబుద్ధి గలవాడను. మేధాశక్తి యంతగా లేని వాడను నాకెందు కీబిరునొసంగిరో తెలియకుండెను. ఆలోచన చేయగా నిది నా యహంకారమును చంపుట కొక యమ్మనియు, నేనేప్పుడును అణకువ, సమగ్రతలు కలిగు యుండవలెనని బాబా కోరిక యయి యుండవచ్చుననియు గ్రహించితిని. వివాదములో గెలిచినందులకు బాబా యీ రీతిగా తెలివికి అభినందనమును లిచ్చి యుండునని యనుకొంటిని.

భవిష్యచ్చరితను బట్టి చూడగా బాబా పలుకులకు (దాభోల్కరును హేమాండ్ పంత్ అనుట) గొప్ప ప్రాముఖ్యము కలదనియు, భవిష్యత్తును తెలిసియే యట్లనెననియు భావించవచ్చును. ఏలయనగా హేమాండ్ పంతు శ్రీ సాయి సంస్థానమును చక్కని తెలివితేటలతో నడిపెను. లెక్కలను బాగుగా నుంచెను. అదేకాక భక్తి, జ్ఞానము, నిర్వ్యామోహము, ఆత్మశరణాగతి, ఆత్మ సాక్షాత్కరము, మొదలగు విషయములతో శ్రీ సాయిసచ్చరిత్ర యను గొప్ప గ్రంథమును రచించెను.

## గురువు యావశ్యకత

ఈ విషయమే బాబా యేమనెనో హేమాండ్ పంతే వ్రాసియుండలేదు. కాని కాకాసాహెబు దీక్షిత్ ఈ విషయమును గూర్చి తాను వ్రాసికొనిన దానిని ప్రకటించెను. హేమాండ్ పంతు బాబాను కలసిన రెండవదినము కాకసాహెబు దీక్షిత్ బాబా వద్దకు వచ్చి శిరిడీ నుండి వెళ్ళ వచ్చునా యని యడిగెను. బాబా యట్లే యని జవబిచ్చెను. ఎవరో యెక్కడకుయని అడుగగా ,చాలా పైకి అని బాబా చెప్పగా , మార్గమేదియనియడిగిరి. " అక్కడకు పోవుటకు అనేక మార్గములు కలవు. శిరిడీ నుంచి కూడా నొక మార్గము కలదు.మార్గము ప్రయాసకరమైనది.మార్గ మధ్యమున నున్న యడవిలో పులులు, తోడేళ్ళుకల" వని బాబా బదులిడెను. కాకాసాహెబు లేచి మార్గదర్శకుని వెంటదీసుకొని పోయినచో నని యడుగగా, నట్లయినచో కష్టమే లేదని జవాబులిచ్చెను. మార్గదర్శకుడు తిన్నగా గమ్యస్థానమును చేర్చును. మార్గ మధ్యమున నున్న తోడేళ్ళు,పులులు,కోతుల నుండి తప్పించును. మార్గదర్శకుడే లేనిచో అడవి మృగములచే చంపబడవచ్చును. లేదా దారి తప్పి గుంటలల్లో పడిపోవచ్చును.దాభోళ్కరు అచ్చటే యుండుటచే తన ప్రశ్న కిదియె తగిన సమాధానమని గుర్తించెను. వేదాంత విషయములలో మానవుడు స్వేచ్ఛాపరుడు కాదా? యను వివాదము వలన ప్రయోజనము లేదని గ్రహించెను. నిజముగా, పరమార్థము గురుబోధల వల్లనే చిక్కుననియు రామకృష్ణులు వసిష్ఠ సాందీపులకు లొంగి యణుకువతో నుండి యాత్మ సాక్షాత్కారము పొందదనియు, దానికి దృఢమైన నమ్మకము, ఓపికయను రెండు గుణములు ఆవశ్యకమనియు గ్రహించెను.

ఓం నమో శ్రీ సాయి నాథాయ

శాంతి: శాంతి: శాంతి:

రెండవ అధ్యాయము

సంపూర్ణము

# సాయిబాబా జీవిత చరిత్రము

## మూడవ అధ్యాయము

### సాయిబాబా అనుమతి-వాగ్దానము

వెనుకటి అధ్యాయములో వర్ణించిన ప్రకారం శ్రీ సాయి సచ్చరిత్ర వ్రాయుటకు బాబా పూర్తి యనుమతి నొసంగచుచు ఇట్లు నుడివిరి. "సచ్చరిత్ర వ్రాయు విషయములో నా పూర్తి సమ్మతినిచ్చెదను. నీ పనిని నీవు నిర్వర్తించుము. భయపడకుము. మనస్సు నిలకడగా నుంచుము. నా మాటలయందు విశ్వాసముంచుము. వానిని శ్రద్ధాభక్తులతో నెవరు వినెదరో వారికి ప్రపంచమందు మమత క్షీణించును. బలమైన భక్తి ప్రేమ కెరటములు లేచును. ఎవరయితే నా లీలలో మునిగెదరో వారికి జ్ఞాన రత్నములు లభించును."

ఇది విని రచయిత మిక్కిలి సంతసించెను. వెంటనే నిర్భయుడయ్యెను. కార్యము జయప్రదముగా సాగునని ధైర్యము కలిగెను. ఆటుపైన మాధవరావు దేశపాండే వైపు తిరిగిబాబా యిట్లనెను.

"నా నామము ప్రేమతో నుచ్చరించిన వారి కోరికలన్నియు నెరవేర్చెదను. వారి భక్తి హెచ్చించెదను. వారినన్ని దిశలందు కాపాడెదను. ఏ భక్తులయితే మన: పూర్వకముగా నాపై నాధారపడియున్నారో వారి కథలు వినినప్పుడు ׃ ఎక్కిలి సంతసించెదరు. నా లీలలను పాడువారికంతులేని ఆనందమును, శాశ్వతమైన తృప్తిని ఇచ్చెదను నమ్ముము.

ఎవరయితే నన్ను శరణాగతి వేడెదరో, నన్ను భక్తి విశ్వాసముతో పూజించెదరో, నన్నే స్మరించెదరో, నా ఆకారమును మనస్సున నిలిపెదరో వారిని బంధనము నుండి. తప్పించుట నా ముఖ్య లక్ష్యము. ప్రపంచములోని వానినన్నింటిని మరచి నా నామమునే జపించుచు, నా పూజచే సల్పుచు, నా కథలను జీవితమున మననము చేయుచు ఎల్లపుడు నన్ను జ్ఞప్తియందుచుచుకొనువారు ప్రపంచ విషయములందెట్లు తగులుకొందురు? వారిని జరా మరణముల నుండి బయటకు లాగెదను. నా కథలే వినినచో అది సకలరోగములను నివారించును. కాబట్టి భక్తి శ్రద్ధలతో నా కథలను ׃ నుము. వానిని మననమును నిలుపుము. ఆనందమునకు తృప్తికి నిదియె మార్గము.

నా భక్తుల గర్వాహంకారములు నిష్క్రమించి పోవును. వినువారికి శాంతి కలుగును. మన:పూర్వకమైన నమ్మకముగలవారికి శుద్ధి చైతన్యముతో తాదాత్మ్యము కలుగును. సాయి సాయి అను నామమును జ్ఞప్తి యందుంచుకొన్నంత మాత్రమున, చెడు పలుకుట వలన, వినుట వలన కలుగు తొలగి పోవును."

### భక్తులనువేర్వేరు పనులు నియమించుట

భగవంతుడు వేర్వేరు భక్తులను వేర్వేరు పనులకు నియమించును. కొందరు దేవాలయములు. మఠములు, నదులలొ ' మెట్లు, కట్టుటకు నియమితులగుదురు. భగవంతుని లీలలను పాడుటకు కొందరు నియుక్తులగుదురు. కొందరు తీర్థయాత్ర లకు పోదురు. నన్నీ సచ్చరిత్రవాయుమని నియమించిరి.అన్ని విషయములు పూర్తిగా తెలియని వాడనగుటచే, నీ పనికి నాకు అర్హత లేదు. అయితే యింత కఠినమైన పనికి నేనెందుకు ఆమోదించవలెను?

సాయిబాబా జీవితచరిత్రను వర్ణించగలవారెవ్వరు? సాయి కరుణ యే యంత కఠినమైన పని యొనర్చు శక్తిని ప్రసాదించినది. నేను చేత కలము పట్టు కొనగనే సాయిబాబా అహంకారమును పెరకివేసి వారి కథలను వారే వ్రాసి కొనిరి. కనుక కథలు వ్రాసిన గౌరవము సాయిబాబాకే చెందును. గాని నాకు గాదు.

బ్రాహ్మణుడనైన పుట్టినప్పటికిని శ్రుతి-స్మృతి యను రెండు కండ్లు లేకుండుటచే సాయిచ్చరిత్రను వ్రాయులేకుంటిని. కాని భగవంతుని అనుగ్రహము మూగవానిని మాట్లాడునట్లు చేయును; కుంటి వానిని పర్వతము దాటునట్లు చె యును. తన యిచ్చానుసారము పనులు నెరవేర్చుకొనుటలో ఆ భగవంతునికే ఆ చాతుర్యము కలదు. హారో మ్నియమునకు గాని వేణువునకు గాని ధ్వనులు ఎట్లు వచ్చుచున్న వో తెలియదు. అది వాయించు వానికె తెలియును. చంద్రకాంతము ద్రవించుట, సముద్రముప్పొంగుట వానివల్ల జరగదు. కాని చంద్రోదయము వల్ల జరుగును.

## బాబా కథలు దీపస్తంభములు

సముద్ర తీరమందు దీప స్తంభములుండును. పడవలపై పోవువారు. ఆ వెలుతురు వల్ల రాళ్ళు రప్పలవల్ల కలుగు హానులను తప్పించుకొని సురక్షితముగా పోవుదురు. ప్రపంచమను మహాసముద్రములో బాబా కథలను దీపములు దారి చూపును. అవి అమృతముకంటే తియ్యగా నుండి ప్రపంచ యాత్ర చేయు
మార్గమును సులభముగను నున్నగను చేయును.

యోగీశ్వరుల కథలు పవిత్రములు. అవి మన చెవుల ద్వారా హృదయమందు ప్రవేశించునప్పుడు శరీరస్పృహ యును, అహంకారమును, ద్వంద్వభావములును నిష్క్రమించును. అవి హృదయమందు నిలిపిన సందేహములు పటాపంచలయిపోవును. శరీర గర్వము మాయమైపోయి కావలసినంత జ్ఞానము నిల్వ చేయబడును. శ్రీసాయిబాబా కీర్తి, వర్ణనలు ప్రేమతో పాడిన గాని వినినగాని భక్తుని పాపములు పటాపంచలగును. శమ దమములు (అనగా నిశ్చల మనస్సు, శరీరము) త్రేతా యుగములో యాగము, ద్వాపర యుగములో పూజ, కలియుగములొ భగవవన్మహిమలను, నామములను పాడుట, మోక్షమార్గములు. నాలుగు వర్ణములవారు ఈ చివరి సాధనమును అవలంభించవచ్చును. తక్కిన సాధనములు అనగా యోగము, యాగము, ధ్యానము, ధారణము అవలంభించుట కష్టతరము. కాని భగవంతుని కీర్తిని మహిమను పాడుట యతి సులభము. మనస్సును మాత్రము అటువైపు త్రిప్పవలెను.

భగవత్కథలను వినుటవలన పాడుట వలన మనకు శరీరమందు గల యభిమానము పోవును. అది భక్తులను నిరొ మ్మహులుగా జేసి, తుదకు ఆత్మ సాక్షాత్కారమును పొందునట్లుచేయును. ఈ కారణము చేతనే సాయిబాబా నాకు సహాయపడి నాచే ఈ సచ్చరితామృతమును వ్రాయుంచెను. భక్తులు దానిని సులభముగ చదువగలరు వినగలరు. చదువునప్పుడు వినునప్పుడు బాబాను ధ్యానించవచ్చును. వారి స్వరూపమును మనస్సునందు మననము చేసికొ నవచ్చును. ఈ ప్రకారముగా గురువునందు తదుపరి భగవంతుని యందు భక్తి కలుగును. తుదకు ప్రపంచమందు ః రక్తి పొంది ఆత్మ సాక్షాత్కారము సంపాదించగలుగుదుము. సచ్చరితామృతము వ్రాయుట తయారుచేయుట బాబా కటాక్షము చేతనే సిద్ధించినవి. నేను నిమిత్తమాత్రుడుగనే యుంటిని.

## సాయిబాబా మాతృప్రేమ

ఆవు తన దూడ నెట్లు ప్రేమించునో యందరికి తెలిసిన విషయమే. దాని పొదుగెల్లప్పుడు నిండియే యుండును. దూడకు కావలసినప్పుడెల్ల కుడినచో పాలుధారగా కారును. అలగుననే బిడ్డకు పాలుకావలెఓన తల్లి గ్రహించి సకాలమందు పాలిచ్చును. బిడ్డకు గుడ్డలు తొడుగుటయందును. అలంకరించుట యందును తల్లి తగిన శ్రద్ధ తీసికొని సరిగా చేయును. బిడ్డకు ఈ విషయమేమియు తెలియుదుగాని తల్లి తన బిడ్డలు చక్కగా దుస్తులు ధరించి యలంకరింపబడుట చూచి యమితా నందము పొందును. తల్లి ప్రేమకు సరిపోల్చి దగిన దేదియు లేదు. అది అసామాన్యము. నిర్వ్యాజము. సద్గురువులు కూడ నీ మాతృప్రేమ వారి శిష్యులయందు చూపుదురు. సాయిబాబాకు గూడ నా యందట్టి ప్రేమ యుండెను. దానికి క్రింది యుదాహరణ మొకటి.

1916వ సంవత్సరములో నేను సర్కారు ఉద్యోగమునుండి విరమించితిని. నాకీయనిశ్చయించిని పింఛను కుటుంబమును గౌరవముగా సాకుటకు చాలదు. గురుపౌర్ణమి నాడు ఇతర భక్తులతో నేను కూడ శిరిడీ పోయితిని. అణ్ణాచించణీకర్ నా గురించి బాబాతో నిట్లనెను. "దయచేసి వానియందు దాక్షిణ్యము
చూపుము. వానికి వచ్చు పింఛను సరిపోదు, వాని కుటుంబము పెరుగుచున్నది. వాని కింకేదైన ఉద్యోగః ఇప్పించుము. వాని ఆతురతను తీసివేయుము. వాని కానందము కలుగునట్లుచేయుము." అందువలన బాబా ఇట్లు జవాబిచ్చెను."వాని భోజన పాత్రలు ఎప్పుడు పూర్ణముగనే యుండును. ఎప్పటికిని నిండుకొనవు. వాని దృష్టినంతటిని నా వైపు త్రిప్పవలెను. నాస్తికుల దుర్మార్గుల సహనివాసము విడువలేను. అందరి యెడల అణుకువ, నమ్రతలుండవలెను. నన్ను హృదయపూర్వకముగా పూజించవలెను. వాడిట్లు చేసినచో శాశ్వతానందము పొందును. నన్ను పూజింపుడు దానిలోని ఈ నన్ను ఎవరు? అను ప్రశ్నకు సమాధానము " సాయిబాబా యెవరు" అను దానిలో విశదీకరింపబడియున్నది. మొదటి అధ్యాయమునకు పూర్వము ఉపోద్ఘాతములో చూడుడు.

## రోహిల్లా కథ

రోహిల్లా కథ విన్నచో బాబా ప్రేమ యెట్టిదో బోధపడును.పొడుగాటి వాడును. పొడుగైన చొక్కా తొడిగిన వాడును. బలవంతుడునగు రోహిల్లా యొకడు బాబా కీర్తి విని వ్యామోహితుడై శిరిడీలో స్థిర నివాసము ఏర్పరచుకొనెను. రాత్రింబంగళ్ళు ఖురాను లోని కల్మాను చదువుచు "అల్లాహూ అక్బర్" అని ఆబోతు రంకెవేయునట్లు బిగ్గరగా నరచుచుండెను. పగలంతయు పొలములో కష్టపడి పని చేసి యింటికి వచ్చిన శిరిడీ ప్రజలకు నిద్రాభంగమును అసౌకర్యమును కలుగుచుండెను. కొన్నాళ్ళవరకు వారు దీని నోర్చుకొనిరి. తుదకు బాధ నోర్వలేక బాబా వద్దకేగి రోహిల్లా అరవుల నాపుమని బతిమాలారు. బాబా వారి ఫిర్యాదును వినకపోవుటయే కాక వారిపై కోపించి వారిపనులు వారు చూచుకొనవలసిందేగాని రోహిల్లా జోలికి పోవద్దని మందలించారు. రోహిల్లాకు ఒక దౌర్భాగ్యపు భార్య గలదని ఆమె గయ్యాళి యనియు ఆమె వచ్చి రోహిల్లాను తనను బాధ పెట్టుననియు బాబా చెప్పెను. నిజముగా రోహిల్లాకు భార్యయే లేదు. భార్యయనగా దుర్బుద్ధియని బాబా అభిప్రాయము. బాబా కు అన్నింటికంటే దైవ ప్రార్థనలందు ః ఎక్కుటమగు ప్రేమ. అందుచే రోహిల్లా తరపున వాదించి, ఊరిలోని వారి నోపికతో నోర్చుకొని బాధను

సహింపవలసిన దనియు నది త్వరలో తగ్గుగనియు బాబా బుద్ధి చెప్పెను.

## బాబా యమృతతుల్యమగు పలుకులు

ఒకనాడు మధ్యాహ్న హారతి అయిన పిమ్మట భక్తులందరు తమ బసలకు పోవుచుండిరి. అప్పుడు వారికి బాబా యీక్రింది చక్కని యుపదేశమిచ్చిరి.

మీరెక్కడ నున్నప్పటికి నేమి చేసినప్పటికి నాకు తెలియునని బాగుగా జ్ఞాపకముంచుకొనుడు. నేనందరి హృదయములు పాలించువాడను. అందరి హృదయములలో నివసించువాడను. ప్రపంచమందుగల చరాచర జీవకోటి నావరించియున్నాను. ఈ జగత్తును నడిపించువాడను సూత్రధారి నేనే. నేనే జగన్మాతను. త్రిగుణముల సామరస్యమును నేనే. ఇంద్రియ చాలకుడను నేనే. సృష్టి స్థితి లయ కారకుడను నేనే. ఎవరయితే తమ దృష్టిని నా వైపును త్రిప్పెదరో వారికే హానిగాని బాధగాని కలుగదు. ఎవరయితే నన్ను మరచెదరో వాడిని మాయ శిక్షించును. పురుగులు, చీమలు దృశ్యమాన చరాచర జీవకోటి యంతయు నా శరీరమే, నా రూపమే. ఈ చక్కని యమూల్యమైన మాటలు విని వెంటనే నా మనస్సులో నెవరి సేవచేయక గురుసేవయే చేయుటకు నిశ్చయించితిని. కాని అణ్ణాచించణీకరు ప్రశ్నకు బాబా చెప్పిన సమాధానము నా మనస్సునందుండెను. అది జరుగునా లేదా యని సందె హము కలుగుచుండేను. భవిష్యత్తులో బాబా పలికిన పలుకులు సత్యములైనవి. నాకొక సర్కారు ఉద్యోగము దొరికెను. కాని అదీ కొద్ది కాలమువరకే. అటు పిమ్మట వేరే పనియేదనియు చేయక శ్రీ సాయిసేవకే నా జీవితంతమంతయు సమర్పించితిని.

ఈ అధ్యాయము ముగించకముందే చదువరులకు నేను చెప్పున దేమన, బద్ధకము, నిద్ర చంచలమనస్సు, శరీరమందభిమానము మొదలగు వానిని విడిచి, వారు తమ యావత్తు దృష్టిని సాయిబాబా కథల వైపు త్రిప్పవలెను. వారి ప్రేమ సహజముగా నుండవలెను. వారు భక్తి యొక్క రహస్యమును తెలిసికొందురు గాక. ఇతర మార్గములవలంభించి అనవసరంగా నలసిపోవద్దు. అందరు నొకే మార్గమును త్రొక్కుదురుగాక, అనగా శ్రీ సాయి కథలను విందురుగాక. ఇది వారి అజ్ఞానమును నశింపజేయును. మోక్షమును సంపాదించి పెట్టును. లోభి యొక్కడ నున్నప్పటికి వాని మనస్సు తాను పాతిపెట్టిన సొత్తునందే యుండునట్లు, బాబాను కూడ నెల్లవారు తమ హృదయములందు స్థాపించుకొందురుగాక.

ఓం నమో శ్రీ సాయి నాధాయ

శాంతి: శాంతి: శాంతి:

మూడవ అధ్యాయము సంపూర్ణము

# నాల్గవ అధ్యాయము

## యోగీశ్వరుల కర్తవ్యము

భగవద్గీత చతుర్థాధ్యాయము 7,8 శ్లోకములందు శ్రీ కృష్ణపరమాత్ముడు ఇట్లు సెలవిచ్చినారు. " ధర్మము నశించునప్పుడు అధర్మము వృద్ధిపొందునప్పుడు నేను అవతరించెదను". ఇదే భగవంతుని కర్తవ్య కర్మ, భగవంతుని ప్రతి నిధులగు యోగులు సన్యాసులు అవసరము వచ్చిన ప్పుడెల్ల అవతరించి ఆ కర్తవ్యమును నిర్వర్తించెదరు.

ద్విజులగు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, జాతులవారు తమ కర్మలను మానునప్పుడు శూద్రులు పైజాతులవారి హక్కులను, అపహరించినప్పుడు,

మతగురువులను గౌరవించక యవమానించినప్పుడు,

ఎవరును మతబోధలను లక్ష్య పెట్టనప్పుడు,

ప్రతివాడును గొప్ప పండితుడనియు యనుకొనునప్పుడు,

జనులు నిషిద్ధాహారములు త్రాగుడుల కలవాడు పడినప్పుడు,

మతము పేరుతో కాని పనులు చేయునప్పుడు,

వేర్వేరు మతముల వారు తమలో తాము కలహించినప్పుడు,

బ్రాహ్మణులు సంధ్యా వందనము మానునప్పుడు,

యోగీశ్వరులుద్భవించి వారి వాక్కాయకర్మలచే ప్రజలను సవ్యమార్గమున బెట్టి వ్యవహారములు చక్కదిద్దుదురు. వారు దీప స్తంభముల వలె సహాయపడిరి. మనము నడుపవలసిన సన్మార్గములను సత్ప్రవర్తనమును నిర్దేశించెదరు. ఈ విధముగనె నివృత్తి, జ్ఞానదేవు, ముక్తాబాయి, నామదేవు, జానాబాయి, గోరాబాగోణాయీ, ఏకనాథుడు, తుకారాము,నరహరి, నర్సిబాయి, సజన్కసాయి, సాంవతమాలి, రామదాసు, మొదలుగాగల యోగులను, తదితరులను వేర్వేరు సమయములందుద్భవించి మనకు సవ్యమైన మార్గమును జూపిరి. అట్లే సాయిబాబా గూడ సకాలమందు శిరిడీ చేరిరి.

### శిరిడీ పుణ్యక్షేత్రము

అహమదునగర జిల్లాలోని గోదావరినది ప్రాంతములు చాలా పుణ్యతమములు. ఏలయన నచ్చ్చటననేకులు యోగులుద్భవించిరి. నివాసము చేసిరి. అట్టి వారిలో ముఖ్యులు జ్ఞానశ్వర మహారాజు. శిరిడీ అహమదునగరు జిల్లాలోని కోపర్గాం తాలుకాకు చెందినది. కోపర్గాం వద్ద గోదావరి దాటి శిరిడీ కనిపించును. కృష్ణా తీరమందుగల గాణగాపురం, నరసింహవాడి, ఔదుంబర్ మొదలుగాగల పుణ్య క్షేత్రముల వలె శిరిడీ కూడా గొప్ప పేరుగాంచినది. పండరీపురమునకు సమీపమున నున్న మంగళవేధయందు భక్తుడగు దామాజీ,సజ్జనగడ మందు సమర్ధరామదాసు, నర్సోబాచీ వాడియందు శ్రీ నరసింహ సరస్వతీ స్వామి వర్ధిల్లినట్లై శ్రీసాయినాథుడు శిరిడీలో వర్థిల్లి దానిని పః త్రమొనర్చెను.

### సాయిబాబా రూపురేఖలు

సాయిబాబా వలననే శిరిడీ ప్రాముఖ్యత వహించినది. సాయిబాబా యెట్టి వ్యక్తియో పరిశీలింతుము. వారు కష్టతరమైన సంసారమును దాటి జయించిరి. శాంతియే వారి భూషణము. వారు జ్ఞానమూర్తులు, వైష్ణవ భక్తులకిల్లువంటివారు; ఉదార స్వభావులు; ఎల్లపుడు ఆత్మసాక్షాత్కారమందే మునిగియుండెడివారు. భూలోకమందుగాని, స్వర్గలోకమందు గాని గల వస్తువులయందభిమానము లేనివారు. వారియంతరంగము అద్దమువలె స్వచ్ఛమైనది. వారి హక్కుల నుండి యమృతము స్రవించుచుండెను. గొప్పవారు, బీదవారు, వారికి సమానమే.

మానావమానములను లెక్కించినవారుకారు; అందరికి వారు ప్రభువు. అందరితోకలిసిమెలసి యుండెడి వారు. ఆటలు గాంచెడివారు. పాటలను వినుచుండెడివారు. కాని సమాధి స్థితి నుండి మరలు వారు కారు. ఎల్లప్పుడు అల్లా నామము నుచ్చరించుచుండెడివారు.లోకము నిద్రించునప్పుడు వారు మెలకువతో నుండెడివారు. వారి యంతరంగము లోతయిన సముద్రము వలె ప్రశాంతము. వారి ఆశ్రయము, వారి చర్యలు ఇదమిత్థముగా నిశ్చయించుటకు వీలుకానివి, ఒకచోటనే కూర్చుండునప్పటికిని ప్రపంచమందు జరుగు సంగతులన్నియు వారికి తెలియును. వారి దర్బారు ఘనమైనది.

నిత్యము వందల కొలది కథలు చెప్పునప్పటికిని మౌనము తప్పెడివారు కారు. ఎల్లప్పుడు మసీదు గోడకు అనుకొని నిలుచువారు. లేదా ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రము లెండీ తోట వైపుగాని చావడి వైపుగాని పచారు చెయుచుండెడివారు. ఎల్లప్పుడు ఆత్మధ్యానమునందే మునిగి యుండెడివారు.

సిద్ధపురుషుడైనప్పటికి సాధ కునివలె నటించువారు. అణకువ, నమ్రత కలిగి, యహంకారము లేక యందరిని ప్రాముఖ్యము పొందినది. ఆళందిని జ్ఞానేశ్వరమహారాజు వృద్ధిచేసినట్లు ఏకనాథు పైఠానును వృద్ధి చేసినట్లు సాయిబాబా శిరిడీ వృద్ధి చేసెను. శిరిడీ లోని గడ్డి, రాళ్ళు పుణ్యము చేసికొన్నవి. ఏలయిన బాబా పవిత్ర పాదములను ముద్దు పెట్టుకుని వారి పాదధూళి తలపైని చేసికొనగలిగినవి. మా బోటి భక్తులకు శిరిడీ, పుండరీపురము, జగన్నాథము, ద్వారక, కాశి, రామేశ్వరము, బదరి కేదార్, నాసిక , త్ర్యంబకేశ్వరము, మాకు వెదపారాయణ తంత్రమును, అది మాకు సంసారబంధములు సన్నగిలచేసి యోగసాధనముగా నుండెను. వారితో సంభాషణ మా పాపములను తొలగించుచుండెను. త్రివేణీ ప్రయాగల స్నానవలము వారి పాదసేవ వలననే తొలగించుచుడెడిది. వారి పాదోదకము మా కోరికలను నశింపజేయుచుండెడిది. వారి ఆజ్ఞ మాకు వేదవాక్కుగా నుండెడిది. వారి ఊది ప్రసాదము మమ్ము పావనము చేయుచుండెను. వారు మా పాలిట శ్రీ కృష్ణుడుగ, శ్రీ రామునిగా నుండి ఉపశమనము కలుగజేయుచుండిరి. వారు మాకు పరబ్రహ్మస్వరూపమే వారు ద్వంద్వాతీతులు; నిరుత్సాహముగాని ఉల్లాసముగాని ఎరుగరు. వారు ఎల్లప్పుడు సచ్చిదానందస్వరూపులుగా నుండెడిరి.

శిరిడీ వారి కేంద్రమైనను వారి లీలలు పంజాబు, కలకత్తా, ఉత్తర హిందూస్థానము, గుజరాతు, దక్కను, కన్నడదెశములో చూపుచుండిరి. ఇట్లు వారి కీర్తి దూరదేశములకు వ్యాపించగా, భక్తులన్ని దేశములనుండి శిరిడీ చేరి వారిని దర్శించి వారి ఆశీర్వాదమును పొందుచుండిరి. వారి దర్శన మాత్రముచే భక్తుల మనసులు వెంటనే శాంతి వహించుచుండెడివి. పండరీపురమందు విఠల్ రఖుమాయిని దర్శించినచో భక్తులకు కలిగెడి ఆనందము శిరిడీ లో దొరకుచుండెడిది. ఇది యతిశయోక్తికాదు. ఈ విషయమును గూర్చి భక్తుడొకడు చెప్పినది గమనింపుడు.

## గౌలిబువా అభిప్రాయము

95 సంవత్సరములు వయస్సుగల గౌలిబువాయను వృద్ధభక్తుడు పండరీయాత్ర ప్రతి సంవత్సరము చేయువాడు. 8 మాసములు పండరీపురమందు,మిగత నాలుగు మాసములు ఆషాఢము మొదలు కార్తీకము వరకు గంగానది యొడ్డునను ఉండెడివాడు. సామాను మోయుటకొక గాడిదను, తోడుగా నొక శిష్యుని తీసుకుని పోవువాడు. ప్రతి సంవత్సరము పండరీ యాత్ర చేసికోని శిరిడీ సాయిబాబా దర్శనమునకై వచ్చెడివాడు. అతడు బాబాను మిగుల ప్రేమించువాడు. అతడు బాబా వైపు చూచియిట్లనెను.

"వీరు పండరీనాథుని యవతారమే!"

విఠోబాదేవుని ముసలి భక్తుడు. పండరీయాత్రయెన్నిసార్లు చేసేనో. వీరు సాయిబాబా పండరీనాధుని యవతారమని నిర్థారణపరిచిరి.

## విఠలదేవుడు దర్శనమిచ్చుట

సాయిబాబా భగవన్నామస్మరణయందును, సంకీర్తనయందును మిక్కిలి ప్రీతి వారెప్పుడు అల్లామాలిక్ అని అనెడివారు. అనగా అల్లాయే యజమాని. ఏడు రాత్రింబగళ్ళు భగవన్నామస్మరణ చేయుచుండెడివారు. దీనినే నామ సప్తాహమందురు. ఒకప్పుడు దాసుగణు మహారాజు ను నామసప్తాహము చేయుమనిరి. సప్తాహము ముగుయునాడు విఠల్ దర్శనము కలుగునని వాగ్దానమిచ్చినచో నామ సప్తాహమును. సలిపెదనని దాసుగుణ జవాబిచ్చెను. బాబా తన గుండెపై చేయివేసి "తప్పనిసరిగా దర్శనమిచ్చును గాని భక్తుడు భక్తి ప్రేమలతో నుండవలెను.

విఠల్ పండరీ పురము, శ్రీ కృష్ణుడు ద్వారకా పట్టణము ఇక్కడనేయనగా శిరిడీ లోనే యున్నవి. ఎవరన్నా ద్వారకకు పోవలసిన అవసరములేదు. విఠలుడు ఇక్కడనేయున్నాడు. భక్తుడు భక్తి ప్రేమలతో కీర్తించినప్పుడు విఠలుడిక్కడనె యవతరించును"అనెను.

సప్తాహము ముగిసిన పిమ్మట విఠలుడీ క్రింది విధముగా దర్శనమిచ్చెను.

స్నానాంతరము కాకాసాహెబు దీక్షిత్ ధ్యానములో మునిగినప్పుడు విఠలుడు వారికి గాన్పించెను. కాక మధ్యాహ్న హారతి కోరకు బాబా యొద్దకు పోగా తేటతెల్లముగా కాకాను బాబా ను ఇట్లడిగెను. " విఠలు పాటీలు వచ్చినాడా? నీవు వానిని జూచితివా? వాడి మిక్కిలి పొగరుబోతు. వానిని దృఢముగా పట్టుము. ఏ మాత్రము అజాగ్రత్తగా నున్నను తప్పించుకొని పారిపోవును." ఇది ఉదయము జరిగెను.

మధ్యాహ్నము ఎవడో పటముల నమ్మువాడు 25, 30 విఠోబా ఫోటోలను అమ్మకమునకు తెచ్చెను.ఆ పటము సరిగా కాకాసాహెబు ధ్యానములో చూచిన దృశ్యముతో పోలియుండెను. దీనిని జూచి బాబా మాటలు జ్ఞాపకమునకు దెచ్చుకొని, కాకాసాహెబు ఆశ్చర్యానందములలో మునిగెను. విఠోబా పటమునొకటి కొని పూజామందిరములో నుంచుకొనేను.

## భగవంతుని క్షీరసాగరుని కథ

విఠల పూజయందు బాబా కెంత ప్రీతియో, క్షీరసాగరుని కథలో విశదీకరింపబడినది. భగవంతరావుని తండ్రి విఠోబా భక్తుడు. పండరీపురమునకు యాత్ర చేయుచుండెడివాడు. ఇంటి వద్ద కూడ విఠోబా ప్రతిమ నుంచి దానిని పూజించువాడు. అతడు మరణించిన పిమ్మట వారి కొడుకు పూజను, యాత్రను శ్రాద్ధమును మానెను. భగవంతరావు శిరిడీ వచ్చినపుడు, బాబా వాని తండ్రిని జ్ఞప్తికి దెచ్చుకొని, "వీని తండ్రి నీ స్నేహితుడు గాన వీని నిచ్చటకు ఈడ్చుకొని వచ్చితిని. వీడు నైవేద్యము ఎన్నడూ పెట్టలేదు. కావున నన్నును విఠలుని కూడ ఆకలితో మాడ్చినాడు. అందుచేత వీనిని నిక్కడకు తెచ్చితిని వీడు చేయునది తప్పని బోధించి చీవాట్లు పెట్టి తిరిగి పూజ ప్రారంభించునట్లు చేసెదను అనిరి.

## ప్రయోగ క్షేత్రములో దాసగణు స్నానము

గంగా నది యమునానది కలియుచోటునకు ప్రయాగయని పేరు. ఇందులో స్నానమాచరించిన ప్రతి వానికి గొప్ప పుణ్యము ప్రాప్తించునని హిందువుల నమ్మకము. అందుచేతనే వేలకొలది భక్తులు అప్పుడప్పుడచటికి పోయి స్నానమాడుదురు. దాసగణు అచ్చటికి పోయి స్నానము చేయవలెనని మనస్సున దలచెను. బాబా వద్దకెగి అనుమతించమనెను. అందుకు బాబా యిట్లు జవాబిచ్చెను. "అంతదూరము పోవలసిన అవసరము లేదు. మన ప్రయాగ ఇచ్చటనే కలదు. నా మాటలు విశ్వసింపుము." ఇట్లనడంతో నాశ్చర్యములన్నిటికంటే నాశ్చర్యకరమైన వింత జరిగినది. దాసగణు మహారాజు బాబా పాదములపై శిరసు నుంచిన వెంటనే బాబా రెండు పాదముల బొటన వ్రేళ్ళ నుండి గంగా యమునా జలములు కాలువలుగాపారెను. ఈ చమత్కారము దాసగణు చూచి ఆశ్చర్యనిమగ్నుడై, భక్తితో మైమరిచి కంట తడి పెట్టుకొనెను. అంతరిక ప్రేరణ తో బాబాను వారి లీలలను పాట రూపకముగా వర్ణించి పొగడెను.

## బాబా అయోనిసంభువుడు; శిరిడీ మొట్టమొదట ప్రవేశించుట

సాయిబాబా తల్లిదండ్రులను గూర్చి గాని, జన్మము గూర్చి గాని జన్మస్థానమును గూర్చిగాని యెవరికి ఏమియూ తెలియదు. పెక్కు సారులు కనుగొనుటకు ప్రయత్నించిరి. పెక్కు సారులీ విషయము బాబాను ప్రశ్నించిరి గాని యెట్టి సమాధానము గని సమాచారము గాని పొందకుండిరి. నామదేవు, కబీరు, సామాన్య మానవులవలె జన్మించియుండలేదు. ముత్యపుచిప్పలలో చిన్న పాపవలె చిక్కిరి. నామదేవుడు భీరధి నదిలో గోణాయికి కనిపించెను. కబీరు భాగీరధినదిలో తమాలుకు కనిపించెను. అట్టిదే సాయి జన్మ వృత్తాంతము భక్తులకొరకు 16 ఏండు బాలుడుగా శిరిడీలోని వేపచెట్టు క్రింద నవతరించెను. బాబా అప్పటికే బ్రహ్మజ్ఞానిగా గాన్పించెను. స్వప్నావస్థయందయినను ప్రపంచ వస్తువులను కాంక్షించెడి వారుకాదు.

మాయనుతెన్నెను. ముక్తి బాబా పాదములను సేవించుచుండెను నానాచోప్దారు తల్లికి మిక్కిలి ముసలిది. ఆమె బాబానిట్లు వర్ణించినది. "ఈ చక్కని,చురుకైన, అందమైన కుర్రవాడు వేప చెట్టు క్రింద ఆసనములో నుండెను. వేడిని, చలిని లెక్కింపక యంతటి చిన్న కుర్రవాడు కఠిన తప మాచరించుట సమాధిలో మునుగుట చూచి ఆ గ్రామీణులు ఆశ్చర్యపడిరి. పగలు ఎవరితో కలిసెడివాడు కాదు. రాత్రియెందెవరికి భయపడువాడు కాదు. చూచినవారాశ్చర్య

నిమగ్నులై యీ చిన్న కుఱ్ఱవాడెక్కడి నుండివచ్చి నాడని యుడగసాగిరి. అతని రూపు,ముఖలక్షణములు చాల అందముగా నుండెను. ఒక్కసారి చూచినవారెల్లరు ముగ్దులగుచుండిరి. ఆయన ఎవరింటికి పోకుండెను. ఎల్లపుడు వె పచెట్టు క్రిందనే కూర్చొనువాడు. పైకి చిన్న బాలునివలె గాన్పించినప్పటికిని చేతులను బట్టి నిజముగా మహానుభావుడే.

"ఒకనాడు ఖండోబా దేవుడొకని నావేశించగా నీ బాలుడెవడయి యుందునని ప్రశ్నించిరి. వాని తల్లిదండ్రులెవరని యడిగిరి. ఎప్పటినుండి వచ్చినవాడని యడిగిరి. ఖండోబా దేవుడొక స్థలమును చూపి గడ్డపారను దీసుకొని వచ్చి యచ్చట త్రవ్వుమనెను. అట్లు త్రవ్వగా నిటుకలు, వాని దిగువ వెడల్పు రాయి యొకటి గాన్పించెను. ఆ బండను తొలగించగా క్రిందనొక సందు గాన్పించెను. అచ్చట నాలుగు దీపములు వెలుగుచుండెను. ఆసందు ద్వారా పోగా నొక భూగృహము కాన్పించెను. అందులో గోముఖ నిర్మాణ ములు, కఱ్ఱ బల్లలు, గాన్పించెను. ఈ బాలుడచ్చట 12 సంవత్సరములు తపస్సు నభ్యసించెనని ఖండోభా చెప్పెను. పిమ్మట కుఱ్ఱవాని నీ విషయము ప్రశ్నించగా వారలను మరపించుచు అది తన గురుస్థానమనియు వారి సమాధియచ్చట గలదు. గావున దానిని గాపాడవలెననియు చెప్పెను. వెంటనే దాని నెప్పటి వలె మూసి వేసిరి. ఆశ్వత్థ, ఉదుంబర,వృక్షములవలె నీ వేపచెట్టును పవిత్రముగా చూచుకొనుచు బాబా ప్రేమించువాడు. శిరిడీలోని భక్తులకు, మహాళ్సాపతియు దానిని బాబా గురువుగారి సమాధిస్థానమని భావించి సాష్టాంగ నమస్కారములు చేసేదరు.

## మూడు బసలు

వేపచెట్టును, దాని చుట్టునున్న స్థలమును హరి వినాయకసాఠే అను వాడుకొని సాఠేవాడయను పెద్ద వసతిని గట్టించెను. అప్పట్లో శిరిడీకి పోయిన భక్త మండలికిది యొక్కటియే నివాసస్థలము. వేపచెట్టు చుట్టు అరుగు ఎత్తుగా కట్టిరి. మెట్లు కట్టిరి. మెట్లు దిగువన నిక గూడు వంటిది గలదు. భక్తులు మండపముపై నుత్తరముఖముగా కూరొ్నెదరు. ఎవరిచ్చట గురువారము, శుక్రవారము ధూపము వేయుదురో వారు బాబా మరామత్తునకు సిద్ధముగా నుండెను. ఈ వాడా చాలా పురాతననమైనది. కావున మరామత్తునకు సిద్ధముగా నుండెను.తగిన మార్పులు, మరామత్తులు సంస్థానము వారు చేసిరి.

కొన్ని సంవత్సరములు పిమ్మట ఇంకొకటి దీక్షిత్ వాడాయను పేరుతో కట్టిరి. న్యాయవాది కాకాసాహెబు దీక్షిత్ ఇంగ్లండుకు బోయెను. అచ్చట రైలు ప్రమాదమున కాలు కుంటుపడెను. అది యెంత ప్రయత్నించినను బాగుకాలేదు. తన స్నేహితుడగు నానాసాహెబు చాందోర్కరు శిరిడీ సాయిబాబాను దర్శించుమని సలహా యిచ్చెను. 1909 సంవత్సరమున కాకా బాబా వద్దకు బోయి కాలు కుంటి తనము కన్న తనమనస్సులోని కుంటితనమును తీసివె యమని బాబాను ప్రార్థించెను. బాబా దర్శనమాత్రమును అమితానందభరితుడై శిరిడీలో నివసించుటకు నిశ్చయించుకొనెను. తన కొరకును , ఇతర భక్తులకును పనికి వచ్చునట్లు ఒక వాడ నిర్మించెను. 10-12-1910 తారీఖున ఈ వాడ కట్టుటకు పూనాది వేసిరి. ఆనాడె రెండు ముఖ్యమైన సంఘటనలు జరిగెను.

(1) దాదాసాహెబు ఖాపర్డెకు తన ఇంటికి బోవుటకు బాబా సమ్మతి దొరికెను.

(2) చావడిలో రాత్రి హారతి ప్రారంభమయ్యెను.

దీక్షిత్ వాడ పూర్తికాగానే 1911వ సంవత్సరములో శ్రీ రామనవమి సమయమందు శాస్త్రోక్తముగా గృహప్రవేశము జరిపిరి.

తరువాత కోటీశ్వరుడును నాగపూరు నివాసియగు బుట్టి మరియొక పెద్దరాతి మేడను నిర్మించెను. చాల ద్రవ్యము దీని కొరకు వెచ్చించెను. ద్రవ్య మంతయు దానికై సవ్యముగా వినియోగపడెను. ఏలయినా బాబా గారి భౌతిక శరీరమందులో సమాధి చేయబడినది.దీనినే సమాధి యందురు. ఈ స్థలములో మొట్టమొదట పూలతోటయుండెను. ఆ తోటలో బాబాయే తోటమాలిగా మొక్కలకు నీళ్ళు పోయుట మొదలగునవి చేసెడివారు.

ఇట్లు మూడు వాడాలు (వసతి గృహములు) కట్టబడెను. అంతకు ముందిచ్చట నొక్క వసతి గృహము కూడ లె కుండెను. అన్నింటికంటె సాఠేవాడ చాటా ఉపకరించుచుండెను.

ఓం శ్రీ నమో సాయినాధాయ

శాంతిః శాంతిః శాంతిః

నాలుగవ అధ్యాయము .

సంపూర్ణము

# అయిదవ అధ్యాయము

## పెండ్లివారితో కలిసి బాబాతిరిగి శిరిడీ వచ్చుట

ఔరంగాబాద్ జిల్లాలో ధూప్ అను గ్రామము కలదు. అచ్చట ధనికుడగు మహమ్మదీయు డొకడుండెను. అతని పేరు చాంద్‌పాటీలు. ఔరంగాబాద్ పోవుచుండగా అతను గుఱ్ఱము తప్పిపోయెను. రెండు మాసములు శోధించినను దాని అంతు దొరకకుండెను. అతడు నిరాశచెంది భుజములపై జీను వేసుకొని ఔరంగబాదు నుండి ధూప్ గ్రామమునకు పోవుచుండెను. 9 మైళ్ళు నడచిన పిమ్మట నొక మామిడిచెట్టు వద్దకు వచ్చెను. దాని నీడలో నొక వింత పురుషుడు కూర్చొనుండెను. అతడు తలపై టోపీ పొడుగైన చొక్క ధరించియుండెను.చంకలో సటకా పెట్టుకుని చిలుము త్రాగుటకు ప్రయత్నించుచుండెను. దారి వెంట పోవు చాంద్ పాటీలును జూచి, అతనిని పిలిచి చిలువు త్రాగి కొంత తడవు విశ్రాంతి గొనుమనెను. జీను గురించి ప్రశ్నించెను. అతనుతాను పోగొట్టుకున్న గుఱ్ఱముదని చాంద్ పాటీలు చెప్పెను.

దగ్గరగానున్న కాలువలో వెదకుమని ఫకీరు చెప్పెను.అతడచటకు పోయి గడ్డిమేయుచున్న గుఱ్ఱమును చూచి వి ఎక్కిలి యాశ్చర్యపడెను.

ఈ ఫకీరు సాదారణ మనుజుడు కాడనియు గొప్ప ఔలియా (యోగి పుంగవుడు) అయి వుండవచ్చునని అనుకొనెను. గుఱ్ఱమును దీసికొని ఫకీరు వద్దకు వచ్చెను. సటకాతో నేలపై మోదగా నీరు వచ్చెను. చప్పి నానిటితో తడిపి, నిప్పుతో చిలుమును వెలిగించెను. అంతయు సిద్ధముగా నుండుటచే ఫకీరు ముందుగా చిలుము పీల్చి చాంద్ పాటీలు కందించెను. ఇదంతయు జూచి చాంద్‌పాటీలు ఆశ్చర్య నిమగ్నుడయ్యెను. ఫకీరును తన గృహమునకు రమ్మనియు, అతిధిగా నుండమనియు చాంద్‌పాటీలు వేడెను. ఆ మరుసటి దినమే ఫకీరు పాటీలు ఇంటికి పోయి యచట కొంతకాలముండెను. పాటీలు గ్రామమునకు మునసబు. అతని భార్య తమ్ముని కొడుకు పెండ్లి సమీపించెను. పెండ్లి కూతురుది శిరిడీ గ్రామము. అందుచే శిరిడీ పోవుటకు పాటీలు కావలసినవన్ని జాగ్రత్త చేసికొని ప్రయాణమునకు సిద్ధపడెను. పెండ్లివారితో కూడ ఫకీరు బయలుదేరేను. ఎట్టి చిక్కులు లేక వివాహము జరిగిపోయెను. పెండ్లి వారు ధూప్ గ్రామము తిరిగి వచ్చిరి. గాని ఫకీరు మాత్రము శిరిడీలో ఆగి యచ్చటనె స్థిరముగా నిలిచెను.

## ఫకీరుకు సాయినామ మెట్లు వచ్చెను?

పెండ్లివారు శిరిడీ చేరగానే ఖండోబా మందిరమునకు సమీపముననున్న భక్త మహాళ్సాపతి గారి పొలములోనున్న మఱ్ఱి చెట్టు క్రింద బసచేసిరి. ఖండోబామందిరమునకు తగిలియున్న ఖాళీ జాగాలో బండ్లు విడిచిరి. బండిలో నున్న వారొకరి తరువాత నొకరు దిగిరి. ఫకీరు కూడా అట్లనే దిగెను. భక్త మహాళ్సాపతి యా చిన్నఫకీరును దిగుట జూచి "దయచేయుము సాయి" యని స్వాగతించెను. తక్కినవారు గూడ ఆయనను సాయిమని పిలువనారంభించిరి. అది మొదలు వారు సాయిబాబా యని ప్రఖ్యాతులైరి.

## ఇతర యోగులతో సహవాసము

సాయిబాబా శిరిడీలో నొక మసీదులో నివాసమేర్పరచుకొనిరి బాబా రాక పూర్వమే దేవిదాసు అను యోగి శిరిడీలో ఎన్నో సంవత్సరములనుండి నివసించుచుండెను. బాబా అతనితో సాంగత్యమున కిష్టపడెను. అతనితో కలిసి మారుతీ దేవాలయములోను, చావడిలోను కొంతకాలమెంటరిగానుండెను. అంతలో జానకీదాసు గోసావి అను నింకొక యోగి అచ్చటకు వచ్చెను. బాబా ఎల్లపుడు ఈ యోగితో మాట్లాడుచు కాలము గడుపుచుండువారు లేదా బాబా ఉండుచోటకు జానకీదాసు పోవుచుండెను. అట్లనే యొక వైశ్యయోగి పుణ కాంబే నుంచి వచ్చుచుండెడివాడు. వారి పేరు గంగాఘీరు. అతనికి సంసారముండెను. అతడు బాబా స్వయముగా కుండలలో నీళ్ళు మోసి పూలచెట్లకు పోయుట జూచి యిట్లనెను.

" ఈ మణి యిచ్చటుండుటచే శిరిడీ పుణ్య క్షేత్రమైనది. ఈ మనుజుడు ఈనాడు కుండలతో నీళ్ళు మోయుచున్నాడు. కాని యతడు సామాన్య మానవుడు కాడు. ఈ నేల పుణ్యము చేసికొనినది. గనుక సాయిబాబా యను మీ మణిని రాబట్టుకొనగలిగెను."యేవలా గ్రామములో నున్న మఠములో ఆనందనాథుడను యోగి పుంగవుడుండెను. అతడు అక్కల్ కోటకర్ మహారాజుగారి శిష్యుడు . అతనొకనాడు శిరిడీ గ్రామ నివాసులతొ బాబాను చూడవచ్చెను. అతడు సాయిబాబాను జూచి యిట్లనెను. "ఇది యమూల్యమైన రత్నము"ఈతడు సామాన్యమానవుని వలె గాన్పించునప్పటికిని యిది మాములు రాయికాదు. యేవలా చేరేను. ఇది శ్రీ సాయిబాబా బాల్యమును జరిగిన సంగతి.

## బాబా దుస్తులు - వారి నిత్యకృత్యములు

యౌవనము నందు బాబా తలవెంట్రుకలు కత్తిరించక జుట్టు పెంచుచుండెను. పహిల్వానువలె దుస్తులు వేసికొనెడివారు. శిరిడీ కి మూడుమైళ్ళ దూరములో నున్న రహాతా పోయినప్పుడు బంతి, గన్నేరు, నిత్య మల్లె మొక్కలు తీసికొని వచ్చి, నేలను చదును చేసి,వానిని నాటి, నీళ్ళు పోయుచుండెను. బావి నుండి నీళ్ళు చేది కుండలు భుజముపై పెట్టుకొని మోయు చుండెను. సాయంకాలము కుండలు వేపచెట్టు మొదట బోర్లించుచుండిరి. కాల్చనివగుటచే అవి వెంటనే విరిగి ముక్కలుముక్కలుగుచుండెడివి. ఇట్లు మూడు సంవత్సరములు గడిచెను సాయిబాబా కృషివలన అక్కడొక పూలతోట లేచెను. ఆ స్థలములోనే యిప్పుడు బాబా సమాధియున్నది. దానినె సమాధి మందిర మందురు. దానిని దర్శించుట కొరకే యనేక మంది భక్తులు విశేషముగా పోవుచున్నారు.

## వేపచెట్టు క్రిందనున్న పాదుకల వృత్తాంతము

అక్కల్కోటకర్ మహారాజు గారి భక్తుడు భాయి కృష్ణజీ అలిబాగ్కర్, ఇతడు అక్కల్ కోటకర్ మహారాజుగారి ఫోటోను పూజించెడివాడు. అతడొకప్పుడు షోలాపూర్ జిల్లాలోని అక్కల్ కోట గ్రామమునకు పోయి మహారాజుగారి పాదుకలు దర్శించి పూజించవలెనని యనుకొనెను. అతడచ్చటికి పోకమును పే స్వప్నములో మహారాజు దర్శనమిచ్చి యిట్లు చెప్పెను. "ప్రస్తుము శిరిడీ నా నివాస స్థలము. అచ్చటికి పోయి నీ పూజ యొనరింపుము."అందుచే భాయి కృష్ణజీ తన నిర్ణయమును మార్చుకొని శిరిడీచేరి బాబాను పూజించి అచ్చటనే ఆరు మాసములు ఆనందముతోనుండెను.దీని

జ్ఞాపకార్థము పాదుకలు చేయించి శ్రావణమాసములో నొక శుభ దినము వేప చెట్టు క్రింద పతిష్ఠ చేయించెను. ఇది 1912వ సంవత్సరములో జరిగెను. దాదా కేల్కర్, ఉపాసనీబాబా అనువారు పూజను శాస్త్రోక్తముగా జరిపిరి. ఒక దీక్షిత బ్రాహ్మణుడు నిత్యపూజ చేయుటకు నియమింపబడెను. దీనిని పర్యవేక్షించు అధికారము భక్త సగుణున కబ్బెను.

## ఈ కథ పూర్తి వివరములు

ఠాణేవాసి బి.వి.దేవు బాబాకు గొప్ప భక్తుడు. వీరు విరమించిన మామలతుదారు వేపచెట్టు క్రింద పాదుకల వి షయము సంగతులన్నియు భక్తసగుణునుండి గోవింద కమలాకర్ దీక్షిత్ నుండి సంపాదించిన పాదుకల పూర్తి వృత్తాంతము, శ్రీ సాయిలీల 11వ సంపుటిలో ఈ రీతిగా ప్రచురించినారు.

1912వ సంవత్సరము బొంబాయి నుండి రామారావు కొఠరెయను డాక్టరొకడు శిరిడీ వచ్చెను. వాని మిత్రుడొకడును. వాని కంపౌండర్ భాయి కృష్ణజీ అలీబాగ్‌కర్ అనునతడు వెంటవచ్చిరి. వారు భక్త సగుణులతోను, జి.కె. దీక్షిత్‌తోను స్నేహము చేసిరి. అనేక విషయములు తమలో తాము చర్చించుకొనునప్పుడు బాబా ప్రప్రధమమున శిరిడీ ప్రవేశించి వేపచెట్టుక్రింద చేసిన దాని జ్ఞాపకము బాబా పాదుకలను రాతితో చెక్కించు టకు నిశ్చయించిరి. అప్పుడు భాయికృష్ణజీ స్నేహితుడు కంపౌండర్ లేచి యా సంగతి డాక్టర్ రామారావు కోఠారేకు తెలిపినచో చక్కని పాదుకలు చెక్కించెదరని నుడివెను. అందరు ఈ సలహా కు సమ్మతించిరి. డాక్టరు గారికి ఈ విషయము తెలియపరచిరి. వారు వెంటనే శిరిడీ వచ్చి పాదుకల నమూనా వ్రాయించిరి. ఖండోబా మందిర మందున్న ఉపాసని మహారాజు వద్దకు పోయి తాము వ్రాసిన పాదుకలు జూపిరి. వారు కొన్ని మార్పులను చేసి, పద్మము, శంఖము, చక్రము మొదలగునవి చేర్చి బాబా యోగశక్తిని వేపచెట్టు గొప్పతనము ను దెలుపు ఈ క్రింది శ్లోకమును కూడా చెక్కుమనిరి.

సదా నింబవృక్షస్య మూలాదివాసత్
సుదా స్రావిణం తిక్త మవ్యప్రియమ తమ్!
తరు కల్పవృక్షాధికం సాధయంతం
నామామీశ్వరం సద్గురుం సాయినాధం!!

ఉపాసనీ సలహాల నామోదించి పాదుకలు బొంబాయిలో చేయించి కంపౌండర్ ద్వారా పంపిరి. శ్రావణ పౌర్ణమినాడు స్థాపనచేయుమని బాబా ఆజ్ఞాపించెను.

ఆనాడు 11గంటలకు జి.కె దీక్షిత్ తన శిరస్సు పై పాదుకలు పెట్టుకొని ఖండోబా మందిరము నుండి ద్వారకమయికి ఉత్సవముతో వచ్చిరి బాబా యా పాదుకలను తాకెను. అవి భగవంతుని పాదుకలని నుడివెను. చెట్టుక్రింద ప్రతిష్ఠింపుడని యాజ్ఞాపించెను. శ్రావణ పౌర్ణమి ముందురోజు బొంబాయి పాస్తి సేట్ యను పార్సీభక్తుడొకడు మనియార్డరు ద్వారా రూ.15 లు పంపెను. బాబా ఈ పైకము పాదుకలను స్థాపించు ఖర్చునిమిత్తమిచ్చెను. మొత్తము రూ.100లు ఖర్చు పెట్టిరి. అందులో రూ. 75లు చందాల వల్ల వసూలు చేసిరి. మొదటి 5 సంవత్సరములు జి.కె. దీక్షిత్ యను బ్రాహ్మణుడు ఈ పాదుకలకు పూజచేసేను. తరువాత లక్ష్మణ్‌కచేశ్వర్ జఖాడె యనుబ్రాహ్మణుడు

(నానుమామా పూజారి) పూజ చేయుచుండెను. మొదటి 5 సంవత్సరములు నెలకు రూ.2లు చొప్పున డాక్టరు కొ తారేదీపపు ఖర్చు నిమిత్తము పంపుచుండెను. పాదుకలచెట్టు కంచేకూడ పంపెను. ఈ కంచెయు, పై కప్పును కోపర్ గాంస్టేషన్ గుండా శిరిడీ తెచ్చుటాకు 7-8-0 ఖర్చు భక్త సగుయు ఇచ్చెను. ప్రస్తుతము జఖాడె పూజ చెయుచున్నాడు. సగుణుడు నైవేద్యము దీపమును పెట్టుచున్నాడు.

మొట్టమొదట భాయికృష్ణాజీ అక్కల్ కొటకర్ మహారాజు భక్తుడు 1912వ సంవత్సరములో వేపచెట్టు క్రింద పాదుకలు స్థాపించునప్పుడు అక్కల్‌కోటకు పోవుచూమార్గ మధ్యమున శిరిడీయదు దిగెను. బాబా దర్శనము చేసిన తరువాత అక్కల్‌కోట గ్రామమునకు పోవలెననుకొని బాబా వద్దకెగి యనుమతి నిమ్మనెను. బాబా యిట్లనెను. "అక్కల్ కోటలొ నేమున్నది?అక్కడకేల పోవుదువు? అక్కడుండె మహారాజు ప్రస్తుతమిక్కడ నున్నాడు. వాడు నేనే. " ఇది విని భాయికృష్ణాజీ అక్కల్‌కోట వెళ్ళుట మానుకొనెను. పాదుకల స్థాపన తరువాత అనేక పర్యాయములు శిరిడీ యాత్ర చేసెను. హేమాండ్ పంతునకీ సంగతులు తెలియవు. వారికి తెలిసియున్నచో సచ్చరిత్రలో వ్రాయుట మానక యుండెను.

## మొహియుద్దీన్ తంబోలితో కుస్తీ - జీవితములో మార్పు

శిరిడీ గ్రామములో కుస్తీలు పట్టువాడుక, అచ్చట మొహియుద్దీన్ తంబోలీ యనువాడు తరుచుగా కుస్తీలు పట్టుచుండెడివాడు. వానికి బాబాకు ఒక విషయములో భేదాభిప్రాయము వచ్చి కుస్తీ పట్టిరి.

అందులో బాబా యోడిపోయెను. అప్పటి నుండి బాబా కు విరక్తి కలిగి తన దుస్తులను నివసించు రీతిని మార్చుకొనెను. లంగోటి బిగించుకొని పొడవుచొక్కాను తొడిగికొని నెత్తిపైన గుడ్డకట్టుకొనెవారు. ఒక గోనె ముక్కపై కూర్చెనవారు. చింకిగుడ్డలతో సంతుష్టి చెందెడివాడు. రాజ్య భోగము కంటే దారిద్రమే మేలని నుడివెడువారు. దరిద్రుని స్నేహితుడు భగవంతుడే. గంగాఘీరుకు కూడ కుస్తీలందుప్రేమ. ఒకనాడు కుస్తీ పట్టుచుండగా వైరాగ్యము కలిగెను. అదేకాలమందు శరీరమును మాడ్చి దేవుని సహవాసము చేయవలెనని ఆకాశవాణి పలికెను. అప్పటి నుండి గంగాఘీరు సంసారము విడిచెను. ఆత్మ సాక్షాత్కారము కొరకు పాటు పడెను. పుణ తాంబే దగ్గర నది యొడ్డున యొక మఠము ను స్థాపించి తన శిష్యులతో నివసించుచుండెను. సాయిబాబా జనులతో కలిసి మెలసి తిరుగువారు. అడిగినప్పుడు మాత్రము జవాబిచ్చువారు. దినమంతయు వేపచెట్టు నీడ యందు, అప్ప్పుడప్పుడు ఊరవతలనున్న కాలువ యొడ్డు నందుండు తుమ్మ చెట్టు నీడన కూర్చొనెడివారు. సాయంకాలం మూరకనే పచార్లు చేయువారు లెదా నీమగాం పోవుచుండెడివారు. త్రయంబక్ జి డేంగల్ యనునతని యింటికి తరచుగా పోవువారు.

డేంగల్ యందు సాయిబాబాకు మిక్కిలి ప్రేమ. అతని తమ్ముని పేరు నానాసాహెబ్ అతడి ద్వితీయ వివాహము చెసికొన్నను సంతానము కలుగలేదు. బాబాసాహేబు డేంగలే నానాసాహెబ్ ను సాయిబాబా వద్దకు పంపెను. వారి యనుగ్రహము చే పుత్ర సంతానముకలిగెను. అప్పటి నుంచి బాబాను దర్శించుటకు ప్రజలకు తండోపతండాలుగా వచ్చుచుండిరి. వారి కీర్తి యంతట వెల్లడి యాయెను. అహమ్మద్ నగరు వరకు వ్యాపించెను. అక్కడ నుండ

నానాసాహెబ్ చందోర్కరు, కేశవ్ చిదంబర్ మొదలుగా గల యనేక మంది శిరిడీకి వచ్చుట ప్రారంభించిరి. దినమంతయు బాబాను భక్తులు చుట్టి యుండెడివాడు. బాబా రాత్రులందు పాడు పడిన పాత మసీదులో శయనించుచుండెను. అప్పట్లో బాబా సామానులు చాలా తక్కువ అవి చిలుము, పొగాకు, తంబిరేలు గ్లాసు, పొడుగుచొక్క, తలపై గుడ్డ, ఎల్లపుడు దగ్గరనుంచుకొను సటకా మాత్రమే. తలపై గుడ్డ జడవలె చుట్టి యెడమ చెవి పై నుంచి వెనుకకు వ్రేలాడునట్లువేసికోనువారు. వీని వారముల తరబడి ఉతుకకుండ నుంచేవారు. చెప్పులను తొడిగే వారు కారు. దిన మంతయు గోనే గుడ్డపైనే కూర్చునేవారు. కౌపీనము ధరించువారు. చలిని వారించుటకు ధుని కెదురుగా యెడమచేయి కట్టడాపై వేసి దక్షిణాభిముఖముగా కూర్చుండు వాడు. ఆ ధునిలో అహంకారమును, కోరికలను, ఆలోచనలను ఆహుతి చేసి అల్లాయే యజమాని అని పలికేవారు.

మసీదులో రెండడుగుల స్థలము మాత్రముండెను. భక్తులందరచటనే బాబాను దర్శించుచుండిరి. 1912 తదుపరి దానిలో మార్పు కలిగెను. పాతమసీదును మరామతుచేసి నేలపైని నగిషీరాళ్ళు తాపనచేసిరి.

బాబా యా మసీదుకు బాబా కాళ్ళకు చిన్న మువ్వలు కట్టుకుని సొగసుగా నాట్యము చేసేవారు; భక్తి పూర్వకమయిన పాటలు పాడేవారు.

## నీళ్ళను నూనెగా మార్చుట

సాయిబాబా దీపములన్న చాలా యిష్టము. ఊరులోనున్న షాహుకార్లను నూనె అడిగి తెచ్చి మసీదునందు రాత్రయంతయు దీపములు వెలిగించుచుండెను. కొన్నాళ్ళు ఇట్లు జరిగెను. నూనె ఇచ్చు కోమట్లు అందరు కూడి బాబాకు నూనె ఇవ్వకూడదని నిశ్చయించికొనిరి. బాబా వారి దుకాణములకు ఎప్పటివలె పోగా నూనె లేదనిరి. బాబా కలత చెందక వట్టి వత్తులు మాత్రమే ప్రమిదలో బెట్టి యుంచెను. కోమట్లు ఆతురతో నిదంతయు గమనించుచుండిరి. రెండు మూడు నూనె చుక్కలున్న తంబిరెలు డొక్కలో నీళ్ళు పోసి దానిని బాబా త్రాగెను. నీటిని ఈ విధముగా పావనము చేసిన పిమ్మట , నీరంతయు డొక్కులో నుమ్మి యా నీటిని ప్రమిదలలో నింపెను. దూరముగా నిలిచి పరీక్షించుచున్న కోమట్లు విస్మయమొందునట్లు ప్రమిదలన్నియు తెల్లవారు దాక చక్కగా వెలుగుచుండెను. షాహుకార్లు ఇదంతయు జూచి పశ్చాత్తాప బడిరి. క్షమాపణ కోరిరి.బాబా వారిని క్షమించెను. ఇక మీద సత్ప్రవర్తన అలవరుచుకొనుడని పంపెను.

## జౌహార్ అలీ యను కపటగురువు

పైన వివరించిన కుస్తీ జరిగిన అయిదేండ్లు తరువాత అహమదునగరు నుంచి జౌమారు అలీ యను ఫకీరొకడు శిష్యులతో రహతా వచ్చెను. వీరభద్ర మందిరమునకు సమీపమునున్న స్థలములో దిగెను. ఆ ఫకీరు బాగాచదువుకొన్నవాడు. ఖురానంతయు వల్లించగలడు. మధుర భాషణుడు ఆ ఊరిలోని భక్తులు వచ్చి వానిని సన్మానించుచు గౌరవముతో చూచుచుండెడివాడు. వారి సహాయముతో వీరభద్ర మందిరమునకు దగ్గరగా “ఈద్గా” యను గోడను నిర్మించుటకు పూనుకొనెను. ఈదుల్ ఫితర్ అను పండగనాడు మహమ్మదీయులు నిలుచుకొని ప్రార్థించు గోడయే ఈద్గా.

ఈ విషయములో కొట్లాట జరిగి జౌహర్ అలీ రహతా విడిచి శిరిడీలో బాబా తో మసీదునందుండెను. ప్రజలు వాని తీపి మాటలకు మోసపోయిరి. అతడు బాబాను తన శిష్యుడని చెప్పువాడు.బాబా యందుల కడ్డు చెప్పక అలాగ నుండుటకు సమ్మతించెను. గురువును శిష్యుడును రహతాకు పోయి అచ్చట నివసించుటకు నిశ్చయించుకొనిరి. గురువునకు చేలా శక్తి యేమియు తెలియకుండెను. కాని చేలాకు గురువు యొక్క లోపములు బాగా తెలియును. అయినప్పటికి వాని నెప్పుడు అగౌరవించలేదు. వాని పనులన్నియు చక్కగా నెరవేర్చుచుండెడి వారు. అప్పుడప్పుడు శిరిడీకి ఇరువురు వచ్చి పోవు చుండెడివారు. అధికముగా రహతాలో నివసించేవారు.

శిరిడీ లోని బాబా భక్తులకు బాబా రహతా లో నుండుట ఏంత మాత్రమిష్టము లేదు. అందుచే వారందరు కలసి రహాతా నుంచి సాయిబాబా ను శిరిడీకి తెచ్చుటకు పోయిరి. వార రహతాలో బాబా ను ఈద్ గా వద్ద చూచి బాబా ను తిరిగి శిరిడీ తీసికొని పోవుటకై వచ్చినామని చెప్పిరి.

ఫకీరు ముక్కోపి, చెడ్డవాడు, తనను విడిచి పెట్టడు గనుక ఫకీరు వచ్చులోపల వారు యందు ఆశ విడిచి తిరిగి శిరిడీ పోవుట మంచిదని బాబా వారికి సలహా ఇచ్చెను. వారిట్లు మాట్లాడు చుండగా ఫకీరు వచ్చి బాబాను తీసుకొని పోవుటకు ప్రయత్నించుచున్న శిరిడీ ప్రజలను మందలించెను. కొంత వివాదము జరిగిన పిమ్మట గురువుగారున్న చె లాయు తిరిగి శిరిడీ పోవుటకు నిర్ణయమైనది.

కాబట్టి వారు శిరిడీ చేరి యచ్చట నివసించుచుడిరి. కొన్ని దినముల పిమ్మట దేవీదాసు కపటగురువును పరీక్షించి లో టుపాటులనేకమున్నట్లు గనిపెట్టెను. బాబా శిరిడీ ప్రవేశించుటకు 12 సంవత్సరములు ముందు దేవిదాసు 10, 11 యె ండ్ల బాలుడు గా శిరిడీ చేరెను. వారు మారుతి దేవాలయములో నుండెవాడు. దేవిదాసు చక్కని ముఖలక్షణములు, ప్రకాశించు నేత్రములుకలిగి నిర్వ్యామోహితా పతారము వలె, జ్ఞానివలె కనపడుచుండెను.తాత్యాబా పాటీలు, కాశీనాథు మొదలుగాగల యనేక మంది దేవిదాసును గురువుగా మన్నించుచుండిరి. వారు జౌహారు దేవిదాసు వద్దకు దెచ్చిరి. జరిగిన వాదములో తగిన సమాధానమివ్వలేక జౌహారు ఓడిపోయి శిరిడీ విడిచి పారిపోయి బీజాపురములొ నుండెను.చాలాయేండ్ల తరువాత శిరిడీ తిరిగి వచ్చి బాబా పాదములపై బడెను. తాను గురువు సాయిబాబా చె లాయను తప్పుడు అభిప్రాయము వాని మనస్సునుండి తొలగెను. పశ్చాత్తాపమడుటచే సాయిబాబా వానిని గౌరవముగా చూచెను.

ఈ విధముగా బాబా, శిష్యుడు గురువునెట్లు కొలువవలెనో యెట్లు అహంకారమును విడిచి గురుశుశ్రూష చేసి తుదకు ఆత్మ సాక్ష్యాత్కారమును పొందవలెనో నిరూపించెను. ఈ కథ భక్త మహోళ్సాపతి చెప్పినరీతిగా వ్రాయబడినది.

ఓం నమో శ్రీ సాయినాథాయ

శాంతి: శాంతి: శాంతి:

## అయిదవ అధ్యాయము

# ఆరవ అధ్యాయము

సంసారమను సముద్రములో జీవుడనే యోడను సద్గురువు నడుపునప్పుడు అది సులభముగాను జాగ్రత్తగా గమ్యస్థానము చేరును. సద్గురువనగానే సాయిబాబా జ్ఞప్తికి వచ్చుచున్నారు. నాకండ్ల యెదుట సాయిబాబా నిలిచియున్నట్లు, నా నుదుట విభూతి పెట్టుచున్నట్లు, నా శిరస్సుపై చేయివేసి ఆశీర్వదించునట్లు పొడము చున్నది. నా మనస్సు సంతోషములో మునిగి నా కండ్ల నుండి ప్రేమ పొంగి పొరలు చున్నది. గురువుగారి హస్తస్పర్శ ప్రభావము అద్భుతమైనది.

సూక్ష్మశరీరము (కోరి కలు భావముల మయము) అగ్ని చే కూడా కాలనట్టిది. గురువుగారి హస్తము తగులగనే కాలిపోవును. జన్మజన్మల పాపములు పటాపంచలై పోవును. మత విషయములు భగవద్విషయములనగనె అసహ్యపడువారికి కూడా శాంతి కలుగును.

సాయిబాబా చక్కని ఆకారము చూడగానే సంతసము కలుగును. కండ్లనిండా నీరు నిండును. మనస్సు ఊహలతో నిండును. నేనే పరబ్రహ్మమునను చైతన్యమును మేల్కొని ఆత్మ సాక్ష్యాత్కారానందమును కలిగించును. నేను నీవు అను భేద భావమును తొలగించి బ్రహ్మములో నైక్యము చేయుము. వేదములు గాని, పురాణములు గాని పారాయణచేయునప్పుడు శ్రీ సాయి అడుగునకు జ్ఞప్తికి వచ్చుచుండెను. శ్రీ సాయిబాబా రాముడు గాని, కృష్ణుడుగా గాని రూపము ధరించి తను కథలు వినునట్లు చేయును.

నేను భాగవత పారాయణకు పూనుకొనెగనే శ్రీ సాయియపాద మస్తకము కృష్ణునివలె గాన్పించును. భాగవతమో, ఉద్ధవగీతమో పాడుచున్నట్లుగా అనిపించును. ఎవరితోనైన సంభాషించునప్పుడు సాయిబాబా కథలె ఉదాహరణములుగా నిచ్చుటకు జ్ఞప్తికి వచ్చును. నేనేదైన వ్రాయ తలపెట్టినచో వారి అనుగ్రహము లేనిదే యొక మాటగాని వాక్యము గాని వ్రాయలేదు. వారి ఆశీర్వాదము లభించిన వెంటనే అంతులేనట్లు వ్రాయగల్గుదురు. భక్తునిలో అహంకారము విజృంభించగనే బాబా దానిని అణచివేయును. తన శక్తి తో వాని కోరికను నెరవేర్చి సంతుష్టజేసి
ఆశీర్వదించును.

సాయి పాదములకు సాష్టాంగ నమస్కారము చేసి సర్వస్వ శరణాగతి చేసిన వానికి ధర్మార్థకామ మోక్షములు సిద్ధించును. భగవత్ సాన్నిధ్యమునకు పోవుటకు కర్మ, యోగ, జ్ఞాన, భక్తి యను నాలుగు మార్గములు కలవు. అన్నింటిలో భక్తిమార్గము కష్టమైనది. దాని నిండ ముళ్ళు, గోతులుండును. సద్గురుని సహాయముతో ముండ్లను, గొతులను తప్పించుకొని నడచినచో గమ్యస్థానము అవలీలగా చేరవచ్చును. దీనిని గట్టిగా నమ్ముడని సాయిబాబా చెప్పుచుండెను.

స్వయంపతాకమైన బ్రహ్మము తత్వవిచారము చేసిన పిమ్మట, బ్రహ్మము శక్తి (మాయ), బ్రహ్మసృష్టిని గూర్చి చెప్పి వాస్తవమునకీ మూడును నొకటియేనని సిద్ధాంతీకరించి, రచయిత బాబా తన భక్తుల శ్రేయస్సుకై చేసిన

అభయ ప్రధాన వాక్యములను ఈ క్రింద ఉదహరించుచున్నాడు.

"నా భక్తుని ఇంటిలో అన్నవస్త్రములకు ఎప్పుడు లోటుండదు. నా యందే మనస్సు నిలిపి, భక్తి శ్రద్ధలతో మనఃపూర్వకముగా నన్నే ఆరాధించువారి యోగక్షేమముల నేను జూచెదను. భగవద్గీతలో శ్రీ కృష్ణుడు కూడ ఇట్లనే చెప్పి యున్నాడు. కావున వస్త్రాహారములకోరకు ప్రయాసపడవద్దు. నీకేమైన కావలసిన భగవంతుని వేడుకొనుము. ప్రపంచములో పేరు కీర్తులు సంపాదించుట మాని భగవంతుని కరుణా కటాక్షములు, పొందుటకు, భగవంతునిచే గౌరవమందుటకు యత్నించుము. ప్రపంచగౌరవ మందుకొను భ్రమను విడివుము. మనస్సునందు ఇష్టదైవము ఆకారమును నిలుపుము. సమస్తేంద్రియములను మనస్సు నుంచీ పోనివ్వకుము. ఎల్లపుడు నన్నేజ్ఞప్తియందుంచుకొనునటు మనస్సును నిలుపుము. అప్పుడది శాంతి వహించి నెమ్మదిగాను, యెట్టి చికాకు లేక యుండును. అప్పుడే మనసు సరియైన సాంగత్యములో నున్నదని గ్రహింపుము. మనసు చంచలముగనున్నచో దానికి ఏకాగ్రత లేనట్లే".

బాబా మాటలు ఉదాహరించిన పిమ్మట గ్రంథకర్త శిరిడీ లో జరుగు శ్రీ రామనవమి ఉత్సవమును వర్ణించబడిన శ్రీ రామనవమి ఉత్సవముల సంగ్రహమిట పేర్కొనెను.

కోపర్‌గాంలో గోపాల్‌రావుగుండ్ అనునతడు పోలీస్ సర్కిలు ఇన్‌స్పెక్టర్‌గా నుండెను. అతడు బాబాకు గొప్ప భక్తుడు. అతనికి ముగ్గురు భార్యలున్నప్పటికి సంతానము కలుగలేదు. శ్రీ సాయి ఆశ్వీర్వచనముచే అతనికొక కొడుకు బుట్టెను. దాని కతడు మిక్కిలి సంతసించి శిరిడీలో ఉత్సవము చేసిన బాగుండునని 1897లో భావించెను. ఈ విషయమూ తక్కిన భక్తులగు తాత్యాపాటీలు,దాదా కోతే పోటీలు, మాధవరావు దేశపాండేలతో సంప్రదించెను. వారంతా దీనికి సమ్మతించిరి, బాబా ఆశీర్వాదమును, అనుమతిని పొందిరి. జిల్లా కలెక్టర్ అనుమతికై దరఖాస్తు పెట్టిరి. గ్రామ కరణము దానిపైనేదో వ్యతిరేకముగా చెప్పినందున అనుమతి రాలేదు. కాని బాబా ఆశీర్వాదించియుండుటాచే రెండవ పర్యాయము ప్రయత్నించగా వెంటనే అనుమతి వచ్చెను. సాయిబాబా తొ మాట్లాడిన పిమ్మట ఉత్సవము శ్రీ రామనవమి నాడు చేయుటకు నిశ్చయించిరి. దానిలో బాబా వారికేదో యింకోక ఉద్దేశమునట్లు కాన్పించుచున్నది. ఈ ఉత్సవమును శ్రీ రామనవమితో కలుపుట హిందువుల మహమ్మదీయుల మైత్రి కొరకు కాబోలు భవిష్యత్సంఘటనలను బట్టి చూడగా బాబా ఉద్దేశములు రెండును నెరవేరినవి.

ఉత్సవములు జరుపుటకు అనుమతి వచ్చేను గాని యితర కష్టములు గాన్పించెను. శిరిడీ చిన్న గ్రామమగుటచే నీటి యిబ్బంది యెక్కువగా నుండెను. గ్రామమంతటికి రెండు నూతులుండెవి. ఒకటి ఎండాకాలములో నెండిపోవును. రెండవదానిలో నీళ్ళు ఉప్పనివి. ఈ ఉప్పునీటి బావిలో బాబా పువ్వులు వేసి మంచి నీళ్ళ బావిగా మార్చెను. ఈ నీరు చాలకపోతే తాత్యా పాటీలు దూరమునుంచి మోటల ద్వారా నీరు తెప్పించెను/. అప్పటికి మాత్రమే పనికి వచ్చునట్లు అంగళ్ళు వేసిరి. కుస్తీల కొరకేర్పాటు చేసిరి.

గోపాలరావుగుండున కొక స్నేహితుడు గలడు. వాని పేరు దాము అణ్ణాకాసార్. అతనిది అహమద్‌నగరు. అతనికి కూడా ఇద్దరు భార్యలున్నప్పటికి సంతానము లేకుండెను. అతనికి కూడ బాబా ఆశీర్వాదముచే పుత్ర సంతానము కలిగెను. ఉత్సవము కొరకు ఒక జెండా తయారు చేయించవలెనని గోపాలరావు అతనికి చెప్పెను. అందులకతడు

సమ్మతించెను. అట్లనే నానాసాహేబు నిమోకరును ప్రబోధించగా అతడు కూడ ఒక నగిషీజండా నిచ్చుటకు ఒప్పుకొనెను. ఈ రెండు జండాలు ఉత్సవములో తీసికొనిపోయి మసీదు రెండుమూలలందు నిలబెట్టిరి. ఈ పద్ధతి ఇప్పటికిని అవలంబించుచున్నారు. బాబా యుండు మసీదుకు ద్వారకామయి యని పేరు.

## చందన ఉత్సవము

ఈ యుత్సవములో నింకొక ఉత్సవము కూడ ప్రారంభమయ్యెను. కొహార్లే గ్రామ మందు అమీరు షక్కర్ అను మహామ్మదీయ భక్తుడు గలడు. అతడు చందన ఉత్సవమును ప్రారంభించెను.ఈ ఉత్సవము గొప్ప మహమ్మదీయుల ఫకీరుల గౌరవార్థము చేయుదురు. వెడల్పు పళ్ళేములో చందనపు ముద్దనుంచి తలపై పెట్టుకొని సాంబ్రాణి దూపములతో బాజాభజంత్రీలతో ఉత్సవము సాగించెను. ఉత్సవమూరేగిన పిమ్మట మసీదుకు వచ్చి మసీదు గూటిలోను,గోడలపైనను ఆ చందనమును చేతితో నందరును తట్టెదరు. మొదటి మూడు సంవత్సరములు ఈ ఉత్సవము అమీరు షక్కరు జరిపెను. పిమ్మట అతని భార్య జరిపెను. ఒకే దినమందు పగలు హిందువులచె జండాయుత్సవము, రాత్రులందు మహమ్మదీయులచే చందనోత్సవము ఏ కొట్లాటలు లేక జరుగుచున్నవి.

## ఏర్పాట్లు

శ్రీ రామనవమి బాబా భక్తులకు ముఖ్యమైనది. పవిత్రమైనది. భక్తులదరు వచ్చి ఈ ఉత్సవములో పాల్గొనుచుండిరి. బయటి ఏర్పాట్లన్నియు తాత్యాకోతే పాటీలు చూచుకొనెడివారు. ఇంటిలోపల చేయవలసినవన్నియు రాధాకృష్ణ మాయి యను భక్తురాలు చూచుచుండెను. ఆమె యింటినిండా భక్తులు దిగేవారు. ఆమె వారికి కావలసినవన్నియు సమకూర్చుచుండెను. ఉత్సవమునకు కావలసినవన్నియు సిద్ధపరచుచుండెను.ఆమె స్వయముగా మసీదు శుభ్రపరచి గోడాలకు సున్నము వేయుచుండెను. మసీదు గోడలు బాబా వెలిగించు ధునిమూలముగా మసితొ నిండియుడెడివి. వానిని చక్కగా కడిగి సున్నము పూయుచుండెను. ఒక్కొక్కప్పుడు మండు ధుని కూడ తీసి బయటపెట్టుచుండెను. ఇదంతయు చావడిలో పరుండు నప్పుడు చేసేది. ఈ పనిని శ్రీరామనవమికి ఒకరోజు ముందె చేయుచుండెను. బీదలకు దానము బాబాకు చాలా ప్రీతి. అందుచే బీదలకు అన్నదానము ఈ ఉత్సవ సమయముదు విరివిగా చేయుచుండిరి. పంటలు విస్తారముగా, మిఠాయి దినుసులతో రాధాకృష్ణ మాయి ఇంటిలో చెయుచుండిరి. ఇందులో అనేక మంది భక్తులు పూనుకొనుచుండెడివారు.

### మేళా లేదా ఉత్సవమును శ్రీ రామనవమి ఉత్సవముగా మార్చుట

ఈ ప్రకారముగా *1897* నుండి *1911*వరకు ఉత్సవము వైభవముగా జరుగుచుండెను. రానురాను వృద్ధి అగుచుండెను. *1912*లో నొక మార్పు జరిగెను. "సాయి సగుణోపాసన" ను వ్రాసిన కవియగు కృష్ణారావు జోగెశ్వరభీష్మ యనువాడు దాదాసాహేబు ఖాపర్డె(అమరావతివాసి)తో ఉత్సవమునకు వచ్చెను. వారు దీక్షిత్ వాడలోబస చేసిరి.కృష్ణారావు వసారాలో చేరగిలి యుండగా కాక యజమాని పూజా పరికరముల పళ్ళెముతో మసీదుకు పోవుచుండగా అతనికి ఒక క్రొత్త ఆలోచన తట్టెను. వానిని పిలిచి యిట్లనెను. "ఈ ఉత్సవమును శ్రీ రామనవమి నాడు చేయుటలో భగవద్దేశమేదియో యుండవచ్చును. శ్రీ రామనవమి ఉత్సవముగా హిందువులకు చాలా ముఖ్యం. కనుక యీ దినమందు శ్రీరామనవమి యేల జరుపకూడ " దని యడిగెను. కాకామహాజని ఈ యాలో

చనకు సమ్మతించెను.బాబా అనుమతి దెచ్చుటకు నిశ్చయించిరి. ఒక కష్టము మాత్రము తీరనిదిగా గాన్పించెను. అది హరిదాసు ను సంపాదించుట. భగవన్మహిమలను కీర్తనచేయుటకు హరిదాసు నెచ్చట నుండి తేవలెననునది గొప్ప సమస్యగా నుండెను. తుదకది భీష్ముడే పరిష్కరించెను.

ఎట్లయినా, అతని రామాఖ్యానమను శ్రీరాముని చరిత్ర సిద్ధముగా నుండుటచే నతడు దానిని కీర్తన చేయుటకు, కాకామహాజని హార్మోనియం వాయించుటకు నిశ్చయించిరి. చక్కెరతో కలిపిన శొంఠి గుండ ప్రసాదము రాధాకృష్ణమాయి చేయుట కేర్పాటుయ్యెను. బాబా యనుమతి బొందుటకై మసీదుకు పోయిరి అన్ని సంగతులు మసీదునుండియే గ్రహించుచున్న బాబా వాడలో నేమి జరుగుచున్నది. మహాజని ప్రశ్నించెను. బాబా యడిగిన ప్రశ్నను మహాజని గ్రహించలేక పోవుటచే బాబా అదే ప్రశ్న భీష్మునడిగెను. అతడు శ్రీ రామనవమి ఉత్సవము చెయుటకు నిశ్చయించితి మనియు నందులకు సంతసించి జయంతి ఉత్సవమునకు సంసిద్ధులైరి.

ఆ మరుసటి దినమున మసీదు నలంకరించిరి. బాబా ఆసనమునకు ముందు ఊయెల వ్రేలాడగట్టిరి. దీనిని రాధాకృష్ణమాయి ఇచ్చెను. శ్రీ రామజన్మోత్సవమునకు ప్రారంభమయ్యెను. భీష్ముడు కీర్తన చెప్పుటకు లేచెను. మహాజని హార్మోనియం వాయించు చుండెను. జరుపుటకు బాబా యొప్పుకొనునో లేదోయని అతడు సంశయించెను. అతడు బాబా వద్దకు వెళ్ళిన తోడనే యిది యంతయు యేమని బాబా అడిగెను.

ఆ ఊయల యెందుకు కట్టిరనియడిగెను. శ్రీరామనవమి మహోత్సవము ప్రారంభమైనదనియు అందులకై ఊయలకట్టిరనియు అతడు చెప్పెను. బాబా మసీదులోనుండు భగవంతుని నిర్గుణస్వరూపమగు 'నింబారు' (గూడు) నుండి యొక పూలమాలను తీసి మహాజని మెడలో వేసి యింకొకటి భీష్మునికి పంపెను.

హరికథ ప్రారంభమయ్యెను. కొంతసేపటికి కథ ముగిసెను. 'శ్రీ రామచంద్రమూర్తి కీ జై' యని ఎర్ర గుండ బాజాభజంత్రీలతో ధ్వనుల మధ్య అందరిపైన బడునట్లు విరివిరిగా జల్లిరి. అందరు సంతోషములో మునిగిరి. అంతలో నొక గర్జన వినబడెను. చల్లుచుండిన గులాల్ యను ఎర్ర పొడుము ఎటులనో బాబా కంటిలో పడెను. బాబా కోపించిన వాడై బిగ్గరగా తిట్టుట ప్రారంభించెను. జనులందరు ఇది చూచి భయపడి పారిపోయిరి. కాని బాబా భక్తులు, అవన్నియు తిట్లు రూపముగా తమకిచ్చిన యాశీర్వాదములని గ్రహించి పోకుండిరి. శ్రీ రామచంద్రుడు పుట్టినప్పుడు రావణుడనే యహంకారమును, దురాలోచన్లలును చంపుటకై నిశ్చయముగా బాబా రూపములోనున్న రాముడు తప్పక కోపించవలెననిరి.

శిరిడీలో ఏదైన క్రొత్తది ప్రారంభించునప్పుడెల్ల బాబా కోపించుట ఒక అలవాటు.

దీనిని తెలిసినవారు గమ్మున నూరుకుండిరి, తన ఊయలను దీసికొని రమ్మనెను. మహాజని పోయి దానిని విప్పుచుండగా బాబా అతని వద్దుకు పోయి ఊయలను తీయవలదనియు చెప్పెను. కొంతసేపటికి శాంతించెను. ఆనాటి మహాపూజా హారతి మొదలగునవి ముగిసెను. సాయంత్రము మహాజని పోయి ఊయలను విప్పుచుండగా ఉత్సవము పూర్తికానందున బాబాదానిని విప్పవద్దని చెప్పి యా మరుసటి దినము శ్రీ కృష్ణజననము నాడు పాటించు 'కాలహుండి'యను యుత్సవము జరిపిన పిమ్మట తీసివేయవచ్చునని చెప్పెను. కాలహుండి యనగా

నల్లని కుండలోఅటుకులు, పెరుగు, ఉప్పుకారము కలిపి వ్రేలాడగట్టెదరు. హరికథ సమాప్తమైన పిమ్మట దీనిని కట్టెతో పగులగొట్టెదరు. రాలి పడిన అటుకులను భక్తులకు పంచిపెట్టెదరు. శ్రీ కృష్ణ పరమాత్ముడు ఈ మాదిరిగనే తన స్నేహితులగు గొల్ల పిల్లవాండ్రకు పంచి పెట్టుచుండెను. ఆ మరుసటిదినము ఇవన్నియు పూర్తి యైనపిమ్మట ఊయలను విప్పుటకు బాబా సమ్మతించెను.

పగటివేళ పతాకోత్సవము, రాత్రి యందు చందనోత్సవమును శ్రీరామనవమి ఉత్సవమును గొప్ప వైభవముగా జరుగుచుండెను. అప్పటి నుండి మామూలు జాతర(మేళా) శ్రీరామనవమి ఉత్సవముగా మారెను.

1913 నుంచి శ్రీ రామనవమి ఉత్సవములోని అంశములు హెచ్చించిరి. చైతన్య పాడ్యమి నుంచి రాధాకృష్ణమాయి 'నామసప్తాహము' ప్రారంభించుచుండెను. భక్తులందరు అందు పాల్గొందురు. ఆమె కూడ వేకువజామున భజనలో చేరుచుండెను. దేశమంతట శ్రీ రామనవమి ఉత్సవములు జరుగుటచే హరికథా కాలక్షేపము చేయు హరిదాసు చిక్కుట దుర్లభముగా నుండెను. శ్రీ రామనవమికి 5,6 రోజులు ముందు మహాజని బాలబువ మాలిని(ఆధునిక తుకారామ్) కలిసియుండుటచే కీర్తన చేయుటకు వారిని తోడ్కొనివచ్చెను. ఆ మరుసటి సంవత్సరము అనగా 1914లో సతారాజిల్లా బిర్హాడ్ సిద్ధకవతే గ్రామములోని హరిదాసుడగు బాలాబువ సతార్కర్ స్వగ్రామంలో ప్లేగు వ్యాపించియుండుటచేత కథలు చెప్పక ఖాళీగా నుండెను. బాబా అనుమతి కాకా ద్వారా పొంది అతడు శిరిడీ చేరెను. హరికథ చెప్పెను.

బాబా అతనిని తగినట్లు సత్కరించెను. ప్రతిసంవత్సరుము ఒక్కొక్క క్రొత్త హరిదాసును పిలిచి ఈ సమస్యను 1914 వసంవత్సరములో శ్రీ సాయి పరిష్కారించెను. ఈ పని శాశ్వతముగా దాసగణు మహారాజునకు అప్పగించెను. ఈ నాటి వరకు దాసగణు ఈకార్యమును జయప్రదముగా జరుపుచున్నారు.

1912 నుండి ఈ ఉత్సవము రానురాను వృద్ధి పొందుచుండెను. చైత్ర శుద్ధ అష్టమి మొదలు ద్వాదశి వరకు శిరిడీ తుమ్మెదల పట్టువలె ప్రజలతో నిండుచుండెను. అంగళ్ల సంఖ్య పెరిగిపోయింది. కుస్తీలతో ననేకమంది పాల్గొనుచుందిరి. బీదలకు అన్న సంతర్పణ బాగుగా జరుగుచుండెను. రాధాకృష్ణ మాయి కృషిచే శ్రీ సాయి సంస్థాన మేర్పడెను. అలంకారములు, ఆడంబరములెక్కువాయెను. అలంకరింపబడిన గుఱ్ఱము , పల్లకీ,రధము, పాత్రలు, వెండిసామానులు, బాల్బీలు, వంట పాత్రలు పటములు, నిలువుటద్దములు, బహూకరింపబడెను. ఉత్సవమునకు ఏనుగులు కూడ వచ్చెను.ఇవ్వన్నియు వచ్చినప్పటికి సాయిబాబా వీనిని లెక్కించేవారు కారు. ఈ ఉత్సవములో గమనింపవలసిన ముఖ్య విషయమేమన హిందువులు, మహమ్మదీయులు కలసిమెలసి యెట్టివరకు యాత్రికులు వచ్చెవారు. మొదట 5,000 మొదలు 7,000 వరకు యాత్రికులు వచ్చెవారు. తుదకు 75,000 వరకు రాజొచ్చిరి. అంతమంది గుమిగూడినప్పటికి ఎన్నడైనను వ్యాధులు కాని జగడములు గాని కనిపించడంలేదు.

## మసీదు మరమ్మతులు

గోపాలరావు గుండునకు ఇంకొక మంచి ఆలోచన తట్టెను. ఉత్సవమును ప్రారంభించెనట్లె మసీదును తగినట్టుగా తీర్చిద్దిదవలెనని నిశ్చయించుకొనెను. మసీదు మరమ్మత్తు చేయు నిమిత్తమై రాళ్ళను తెప్పించి చెక్కించెను. కాని

ఈ పనికి బాబా అతనికి నియమించలేదు.ఈ పనిని నానాసాహెబ్ చాందోర్కరుకు రాళ్ళు తపన కాకాసాహెబు దీక్షిత్ కు నియోగించెను. ఈ పనులు చేయించుట బాబా కిష్టము లేకుండెను. కాని భక్తుడగు మహాళ్సాపతి కల్గించుకొనుటవలన బాబా అనుమతి నిచ్చెను. బాబా చావడిలో పండుకున్న ఒక్క రాత్రిలో మసీదు నేలను చక్కని రాళ్ళచే తాపనచేయుట ముగించిరి. అప్పటినుండే బాబా గోనెగుడ్డపై కూర్చుండుట మాని చిన్న పరుపుమీద కూర్చుండెవారు. గొప్ప వ్యయప్రమాసములతో 1911వ సంవత్సరములో సభా మండపము పూర్తిచేసిరి. మసీదుకు ముందున్న జాగా చాలా చిన్నది. సౌకర్యముగా లేకుండెను. కాకాసాహెబు దీక్షిత్ దానిని విశాలపరచి పైకప్పు వెయదలచెను. ఎంతో డబ్బు పెట్టి యినప స్తంభములు మొదలగునవి తెప్పించి పని ప్రారంభించెను. రాత్రయంతయు శ్రమపడిస్తంభములు నాటిరి. ఆ మరుసటిన దినము ప్రాత:కాలముననే బాబా చావడి నుండి వచ్చి నదంతయు జూచి కోపించి వానిని పీకి పారవైచెను.

ఆ సమయమందు బాబా మిక్కిలి కోపోద్దీపితుడయ్యెను. ఒక చేతిలో ఇనుపస్తంభము కబలించెను. రెండవచేతితో తాత్యాపాటీలు పీకను బట్టుకొనెను. తాత్యా తల పాగాను బలవంతముగా దీసి , అగ్గిపుల్లతో నిప్పంటించి, యొక గోతిలో పారవైచెను. బాబా నేత్రములు చాలకుండెను. అందరు భయసయముందు చేయు ఆహుతి వలె కనబడెను. తాత్యా కూడా చాలా భయపడెను. తాత్యాకేమి జరుగనున్నదో ఎవరికీ ఏమియు తెలియకుండెను. అందులో కల్పించుకోనుట కెవ్వరికి ధైర్యము లేకుండెను. కుష్టు రోగియు, బాబా భక్తుడునగు భాగోజి శిదియా కొంచెము. ముందుకు పోగా బాబా వానిని ఒక పక్కకు తోసెను. మాధవరావు ప్రయత్నించగా వానిపై బాబా ఇటుకరాయి రువ్వెను.

ఎంతమంది జోలికి పోదలచిరో అందరికి ఒకే గతి పట్టెను. కాని కొంత సేపటికి బాబా శాంతించెను. ఒక దుకాణదారుని పిలిచెను. వాని వద్ద నుంచి జరీపోగాను క్రయమునకు దీసికొనెను. దానిని బాబా స్వయముగా తాత్యా తలకు చుట్టెను. తాత్యాను ప్రత్యేకముగా గౌరవించుటకు బాబా యిట్లు చేసియుండును. బాబా వైఖరిని జూచినవారెల్లరు నాశ్చర్యమగ్నులైరి. అంత త్వరలో బాబా కెట్లు కోపమచ్చేను? ఎందుచేత నీ విధముగా తాత్యాను శిక్షించెను? వారి కోపము తక్షణమే ఎట్లు చల్లబడెను? అని యందరు ఆలోచించుచుండిరి.బాబా ఒక్కొక్కప్పుడు శాంతి మూర్తి వలె గూర్చుండి అత్యంతానురాగముతో మాట్లాడు చుండువారు. అంతలో నకారణముగా కోపించెడివారు. అటువంటి సంఘటనలు అనేకములు గలవు. కాని యేది చెప్పవలెను.విషయము తేల్చుకొనలెకున్నాను. అందుచే నాకు జ్ఞాపకము వచ్చినపుడెల్ల ఒక్కొక్కటి చెప్పెదను.

ఓం నమో శ్రీ సాయినాధాయ

శాంతి: శాంతి: శాంతి:

ఆరవ అధ్యాయము

సంపూర్ణము.

# శ్రీసాయిబాబా జీవిత చరిత్రము
## ఏడవ అధ్యాయము

### అద్భుతావతారము

సాయిబాబాకు యోగాభ్యాసములన్నియు తెలసియుండెను. షణ్మార్గము లందును బాబా ఆరితేరినవారు. అందులో కొన్ని ధౌతి, ఖండయోగము, సమాధి మొదలగునవి. ధౌతి యనగా 3 అంగుళములు వెడల్పు, 2 2 1/2 అడుగుల పొడవు గల తడి గుడ్డతో కడుపును లోపల శుభ్రపరచుట. ఖండయోగమనగా శరీరావయవ ములన్నియు విడదీసి తిరిగి కలుపుట.

బాబా హిందువన్నచో వారు మహమ్మదీయుల దుస్తులతో నుండెడివారు. మహమ్మదీయుడన్నచో హిందూ మతాచార సంపన్నుడుగా గాన్పించుచుండెను. బాబా శాస్త్రోక్తముగా హిందువుల శ్రీ రామనవమి ఉత్సవము జరుపుచుండెను. అదే కాలమందు మహమ్మదీయు చందనోత్సవమును జరుపుటకు అనుమతించెను. ఈ యత్సవ సమయమందు కుస్తీలను ప్రోత్సాహించుచుండువారు. గెలిచిన వారికి బహుమతులిచ్చువారు. గోకులాష్టమి నాడు "గోపాల్ కాలా" ఉత్సవము జరిపించుచుండెను. ఈదుల్ ఫితర్ పండుగ నాడు మహమ్మదీయులచే మసీదులో నమాజుచేయుచుండెడివారు. మొహర్రం పండుగకు కొంతమంది మహమ్మదీయులు మసీదులో తాజీయా లేక తాబతు నిల్పి కొన్ని దినములు దానినచ్చట నుంచి పిమ్మట గ్రామములో నూరేగించెదమనిరి. నాలుగు దినముల వరకు మసీదులో తాబూతు నుంచుటకు బాబా సమ్మతించిరి. అయిదవనాడు నిర్విచారముగా ఏ సంశయములేక దానిని తానే తీసివేసేను. వారు మహమ్మదీయులన్నచో హిందువులకువలె వారిచెవులకు కుట్లుండెను. వారు హిందువులన్నచో సున్తీ చేసికోనమని సలహానిచ్చుచుండువారు. కాని వారు మాత్రము సున్తీ చేసికొనయుండలేదు. బాబా హిందువైనచో మసీదునందేల యుండును?

మహమ్మదీయుడైనచో ధునియను అగ్ని హోత్రమును ఏల వెలిగించి యుండలేదు.? అదే గాక మహమ్మదీయ మతమునకు వ్యతిరేకముగా తిరుగలిలో విసరుట, శంఖమూదుట, గంటవాయించుట, హోమము చేయుట, భజనచెయుట, సంతర్పణ చేయుట, అర్ఘ్యపాదములు సమర్పించుట మొదలగునవి జరుగుచుండెను.వారె మహమ్మదీయులైనచో కర్మిష్టిలకు సనాతనాచార పరాయణులైన బ్రాహ్మణులు వారి పాదములపై సాష్టాంగ నమస్కారములెట్లు చేయుచుండెడివారు? వారే తెగవారని యడుగబోయిన వారెల్లరు వారిని సందర్శించిన వెంట్నే మూగలగుచు పరవశించుచుండిరి. అందుచే సాయిబాబా హిందువుడో మహమ్మదీయుడో ఎవరును సరిగా నిర్ణయించలేకుండిరి. ఇదియొక వింతకాదు. ఎవరయితే సర్వమును త్యజించి భగవంతుని సర్వశ్యరణాగతి యొనరించెదరో వారు దేవునిలో నైక్యమై పోయెదరు. వారికి దేనితో సంబంధము లేదు. సాయిబాబా అట్టివారు. వారికి జాతులందు వ్యక్తులందు భేదము గాన్పించకుండేను.

బాబా ఫకీరులతో కలిసి మత్స్యమాంసములు భుజించుచుండెను. కాని వారి భోజనపళ్ళెములో కుక్కలు మూతి

పెట్టినను సఱుగువారు కారు.

శ్రీ సాయి అవతారము విశిష్టమైనది; అద్భుతమైనది. నా పూర్వానుకృతముచే వారి పాదముల వద్ద కూర్చోను భాగ్యము లభించినది. వారి సాంగత్యము లభించుట నా అదృష్టం. వారి సన్నిధిలో నాకు కలిగిన ఆనందము ఉల్లాసము చెప్పనలవి కానివి. సాయిబాబా నిజముగా శుద్ధానంద చైతన్యమూర్తులు. నేను వారి గొప్పతనమును వి శిష్టతను పూర్తిగా వర్ణించలేదు. ఎవరు వారి పాదములను నమ్మెదరో వారికి ఆత్మానుసంధానము కలుగును. సన్యాసులు. సాధకులు మోక్షమునకై పాటుపడు తదితరులనేక మంది సాయిబాబా వచ్చెడివారు. బాబా వారితో నడచుచు, మాట్లాడుచూ , నవ్వుచూ అల్లామాలిక్యని యెల్లపుడు పలుకుచుండెడివారు. వారికి వివాదములు గాని, చర్చలు గాని యిష్టము లేదు. అప్పుడప్పుడు కోపించినప్పటికి వారెల్లప్పుడు నెమ్మదిగా నుండి శరీరములను పూర్తిగా స్వాధీనములో నుంచుకొనెడివారు. ఎల్లప్పుడు వేదాంతము బోధించుచుండువాడరు. ఆఖరు వరకు బాబా యెవరో ఎవరికీ తెలియనేలేదు.

వారు రాజులను, భిక్షకులను నొకేరీతిగా ఆదరించిరి. అందరి అంతరంగము లందు గల రహస్యములను వెలిబుచ్చగనే యందరు ఆశ్చర్యమగ్ను లగుచుండిరి. సన్మానములన్నచో వారికి అయిష్టము. సాయిబాబా నైజమెట్టిది. మానవ శరీరముతో నున్నప్పటికి వారు చేయు పనులను జూడ సాక్షాత్తు భగవంతుడని చెప్పవలెను. అందరును వారిని జూచి శిరిడీలో వెలసిన భగవంతుడనియే యనుకొనుచుండిరి.

## సాయిబాబా వైఖరి

నేనే వట్టి మూర్ఖుడనగటుచే బాబా మహిమలను వర్ణించలేను. బాబా శిరిడీ నున్న దేవాలయ ములన్నింటిని మరమ్మత్తు చేయించెను. తాత్యా పాటీలు సహాయముతో గ్రామములో నున్న శని, గణపతి, పార్వతి, శంకర ,గ్రామదేవత, మారుతీ దేవాలయముల మరామతు చేయించెను. వారి దానము పొగడదగినది. దక్షిణ రూపముగ వసూలయిన పైకమంతయు నొక్కరికి రోజు కొక్కంటికి రూ.50/- 20/- 15/- చొప్పున ఇష్టము వచ్చినట్లు పంచి పెట్టెడివారు.

బాబాను దర్శించిన మాత్రమున ప్రజలు శుభము పొందువారు. కొందరు ఆరోగ్య వంతుటగుచుండిరి. దుర్మార్గులు సన్మార్గులుగా మారుచుండిరి. కుష్టువారు కూడ రోగ విముక్తులగుచుండిరి. అనేకులకు నెరవేరుచుండెను. కంటిలో రసము గాని మందు గాని వేయకనే గుడ్డి వారికి దృష్టి వచ్చుచుండెను. కుంటివారి కాళ్ళు వచ్చుచుండెను. అంతులేని బాబా గొప్పతనమును సారమును ఎవ్వరును కనుగొనకుండిరి. వారి కీర్తి చాలా దూరము వరకు వ్యాపించెను. అన్ని దేశముల భక్తుల శిరిడీలో గుమి గూడుచుండిరి. బాబా ఎల్లప్పుడు ధునివద్దనే ధ్యానమగ్నులయి కూర్చొనుచుండెను. ఒక్కొక్కపుడు స్నానము కూడా మానెడివారు.

తొలిదినములలో బాబా తెల్ల పాగా, శుభ్రమైన దోవతి, చొక్కా ధరించువారు. మొదట గ్రామములో రోగులను పరీక్షించి ఔషధము లిచ్చెడివారు. వారి చేతితో నిచ్చిన మందులు పని చేయుచుండెడివి. మంచి హస్తవాసిగల డాక్టరని పేరు వచ్చెను. ఈ సందర్భమున నొక వింత విషయము చెప్పవలెను. ఒక భక్తుని కండ్లు వాచి మిక్కిలి ఎర్రబడెను. శిరిడీలో డాక్టరు దొరకలేదు. ఇతర భక్తులాతనిని బాబా వద్దకు గొని పోయిరి. అట్టి అజనములు,

ఆవుపాలు, కర్పూరంతో చేసిన ఔషదములు డాక్టర్లు ఉపయోగించెదరు. కాని బాబా చేసిన చికిత్స విశిష్టమైనది. నల్ల జీడి గింజలను నూరి రెండు మాత్రలు చేసి యొక్కొక్క కంటిలో నొక్కొక్క దానిని దూర్చి గుడ్డతో కట్టుకట్టెను. మరుసటి దినము కట్టులను విప్పి నీళ్ళను ధారగా పోసెను. కండ్లలోని పుసి తగ్గి కంటి పాపలు తెల్లబడి శుభ్రమయ్యెను. నల్ల జీడి పిక్కలమందు పెట్టినప్పుడు సున్నితమైన కండ్లు మండనేలేదు. అటువంటి చిత్రములనేకం గలవు కాని అందు ఒకటి మాత్రమే చెప్పబడినది.

## బాబా యోగాభ్యాసములు

బాబాకు యోగములన్నియు దెలియును. కాని యందులో రెండు మాత్రమే వర్ణించబడును.

### 1. దౌతి లేక శుభ్ర పరచు విధానము.

మసీదుకు చాలా దూరమున ఒక మఱ్ఱిచెట్టు కలదు. అక్కడొక బావి కలదు. ప్రతి మూడవరోజు బాబా అచ్చటకు పోయి ముఖప్రక్షాళనము, స్నానము చేయుచుండెను. ఒకనాడు బాబా తన ఊపిరి తిత్తులను బయటికి కక్కి వాటిని నీటితో శుభ్రపరచి నేరేడు చెట్టుపై ఆరవేయుట కొందరు గమనించిరి. శిరిడీలో కొందరు దీనిని కండ్లారా చూచి చెప్పిరి. మామూలుగా ధౌతియనగా 3 అంగుళముల వెడల్పు 22 1/2 అడగుల పొడవుగల గుడ్డను మ్రింగి కడుపులో అరగంట వరకు నుండనిచ్చి పిమ్మట తీసెదరు, కాని బాబాగారి దౌతి చాలా విశిష్టము, అసాధారణమైనది.

### 2. ఖండయోగము

బాబా తన శరీరావయములన్నియు వేరుచేసి మసీదునందు వేర్వేరు స్థలములలో విడిచి పెట్టువారు. ఒకనాడొక పెద్ద మనిషి మసీదుకు పోయి బాబా అవయవములు వేర్వారు స్థలములందు పడి యుండుట జూచి భయకంపితుడై బాబాను ఏవరో ఖూని చేసిరనుకొని గ్రామ మునసబు వద్దకు పోయి ఫిర్యాదు చేయ నిశ్చయించుకొనెను. కాని మొట్ట మొదట ఫిర్యాదుచేసిన వానికి ఆ విషయము గూర్చి కొంచెమైన తెలిసి యుండునని తనను అవమానించెదరని ఊరకొనెను. మరుసటిదినమతడు మసీదునకు పోయెను. బాబా ఎప్పటివలే హాయిగా కూర్చొని యుండుట జూచి యాశ్చర్యపడెను. ముందు దినము తాను చూచిన దంతయు స్వప్నమనుకొనెను.

### 3. యోగము

బాల్యము నుంచి బాబా యోగాభ్యాసము చేయుచుండెను. దానిలో వారెంత నిష్ణాతులో ఎవరికీ తెలియదు. వారి ఊది ప్రసాదము వల్ల బాగుపడిన రోగులవద్ద నుంచి డబ్బు పుచ్చుకొనక ఉచితముగానే సేవ చేయుచుడిరి. అనేక మందిని ఆరోగ్యవంతులుగా జేసిరి. వారు చేయు పుణ్యకార్యములు బట్టి వారికి గొప్పకీర్తి వచ్చెను. బాబా సొంతము కొరకు ఏమియు చేయక యితరుల మేలుకొరకే ఎల్లప్పుడు పాటుబడె వారు. ఒక్కొక్కప్పుడు ఇతరుల వ్యాధిని తనపై వేసికొని తాము మిక్కిలి బాధ నను భవించేవారు. అందులో నొకటి యీాదిగువ పేర్కొందును. దీనిని బట్టి బాబా సర్వజ్ఞుడనియు మిక్కిలి దయార్థ్రహృదయుడనియు తెలియును.

## బాబా సర్వాంతర్యామిత్వము, కారుణ్యము

1910 సంవత్సరములో దీపావళి పండుగనాడు బాబా ధునివద్ద కూర్చుండి చలికాగుచుండెను.

బాబా ధునిలో కట్టెలు వేయుచుండెను. ధుని బాగుగా మండుచుండెను. కొంతసేపయిన తరువాత కట్టెలను వేయుట మాని చేతిని ధునిలో పెట్టెను. వెంటనే చేయి కాలిపోయెను. మాధవుడనే నౌకరును, మాధవరావు దేశపాండే యు దీనిని జూచిరి. వెంటనే పరుగెత్తి బాబా ను పట్టి వెనకు లాగిరి. దేవా! ఇట్లెలా చేసితిరని యడిగిరి. స్పృహ తెచ్చుకొని బాబా యిట్లు జవాబిచ్చెను. "దూరదేశమున ఒక కుమ్మరి భార్య కొలిమిల తిత్తులను ఊదుచుచుండెను. అంతలో నామె భర్త పిలిచెను. తన యొడిలో బిడ్డయున్న సంగతి మరిచి ఆమె తొందరగా పరుగిడజొచ్చెను. ఆ బిడ్డ ముందున్న కొలిమిలో బడెను. అందుచేత వెంటనే నా చేతిని కొలిమిలోకి దూర్చి బిడ్డను రక్షించితిని. నా చేయి కాలుట నా కంత బాధాకరము కాదు. కాని బిడ్డ రక్షింపబడెను. విషయము నా కానందము గలుగచేయుచున్న" దని బాబా నుడివెను.

## కుష్టురోగ భక్తుని సేవ

బాబా చెయ్యి కాల్చుకొనేనని మాధవరావు దేశ పాండే నానాసాహెబ్ చాందోర్కరుకు తెలియజేసేను. వెంటనె అయిన బొంబాయి నుండి డాక్టరు పరమానందుని మందుల పెట్టెతో వెంటబెట్టుకుని వచ్చెను. నానా బాబాను చికిత్స చేయుటకై డాక్టరును చేయి చూడనిమ్మని కోరెను. బాబా యందుల కొప్పుకొనలేదు. చేయి కాలినది లగాయితడు భాగోజీశిదే యను చికిత్స పొందుటకు సమ్మతింపలేదు. డాక్టరు కూడ అనేకసార్లు వేడుకొనిరి. కాని అల్లాయే తన డాక్టరని బాబా కాలయాపన చేయుచుండెను. అందుచే డాక్టరు మందుల పెట్టె మూతయైన తీయకనె తిరిగి పోయెను. కాని డాక్టరు గారికి బాబా దర్శనభాగ్యము లభించెను. బాబా ప్రతిరోజు భాగోజీచే చేతికి కట్టు కట్టించుకొనుచున్నాడు. కొన్ని దినముల తర్వాత చేయి బాగుపడెను. అందరు సంతోషించిరి. ఇప్పటికిని ఏమైన నొప్పి మిగిలి పోయినదా యను సంగతి తెలియదు. ప్రతి రోజు ఉదయము భాగోజీ కట్టుటలను విప్పి నేతితో తోమి , తిరిగి కట్టులను కట్టుచుండెడివాడు. బాబా మహాసమాధి వరకు ఇది జరుగుచుండెను. బాబా సిద్ధ పురుషుడగుటచె వారి కిదంతయు నవసరములేనప్పటికి భాగోజీ భక్తి యందు గల ప్రేమచే అతడోనర్చు ఉపాసనా సేవకు సమ్మతించెడివారు. బాబా లెండితోటకు పోవు నప్పుడు భాగోజీ బాబా తలపై గొడుగు పట్టుకుని వెంటవెళ్ళెవాడు. ప్రతిరోజు ఉదయము బాబా ధునియొద్ద కూర్చోనగనే, భాగోజి తన సేవా కార్యము మొదలి డువాడు. గతజన్మయందు భాగోజీ పాపికనుకనే కుష్టురోగముచే బాధపడుచుడెను. దుర్వాసన కొట్టుచుండెను. బాహ్యమునకు దురదృష్టవంతుని వలె గాన్పించుటకు అతడు అదృష్టశాలి, సంతోషియు ఎందుకనగా అతడు బాబా సేవకులదరిలొ మొదటివాడు. బాబా సహవాసము పుర్తిగా అనుభవించెను.

## ఖాపర్డే కుర్ర వాని ప్లేగు జాడ్యము

బాబా విచిత్రలీలలో నింకొక దానిని వర్ణించెదను.అమరావతి నివాసియగు దాదాసాహెబు ఖాపర్డే భార్య తన చిన్న కొడుకు తో శిరిడీ లో మాకాం వేసేను. కొడుకునకు జ్వరము వచ్చినది. అది ప్లేగు జ్వరము క్రింద మారెను. తల్లి వి

ఎక్కిలి భయపడెను. శిరిడీ విడిచి అమరావతి పోవలెననుకొని సాయంకాలము బాబా బుట్టీడాడవద్దకు వచ్చుచున్నప్పుడు వారి సెలవు నడుగబోయెను. వణుకుచున్న గొంతుతో తన చిన్నకొడుకు ప్లేగుతో పడియున్నాడని బాబాకు చెప్పెను. బాబా ఆమెతో కారుణ్యముతో నెమ్మదిగా మాట్లాడదొడగెను. ప్రస్తుతము ఆకాశము మేఘములచే కప్పబడి యున్నదిగాని యవి చెదరి పోయి కొద్ది సేపట్లో ఆకాశమంతయు మామూలు రీతిగా నగునని బాబా యోదార్చెను. అట్లనుచు తన కఫనీని పైకెత్తి చంకలో
కోడి గ్లుంత పెద్దవి నాలుగు ప్లేగు పొక్కులను అచటి వారికి చూపెను. "చూచితిరా! నా భక్తులకొరకు నేనెట్టు బాధపడెదనో! వారి కష్టములన్నియు నావిగనే భావిచేదనుద. ఈ మహాద్భుతలీలను జూచి యోగీశ్వరులు భక్తులకొ రకెట్లు భాధలనుబవింతురో జనులకు విశ్వాసము కుదిరెను. యోగీశ్వరుల మనస్సు మైనము కన్న మెత్తనిది. వెన్నెల వలె మృదువైనది. వారు భక్తులను ప్రత్యుపకారము కోరకయే ప్రేమించెదరు. భక్తుల ను తమ బంధువుల వలె జూచెదరు.

## పండరీ పురము పోయి యచ్చటుండుట

సాయిబాబా తన భక్తులనెట్లు ప్రేమించుచుండెనో వారి కోరికలు అవసరమునెట్లు గ్రహించుచుండెనో యన కథ చెప్పి ఈ అధ్యాయమును ముగించెను. నానాసాహెబ్ చాందోర్కరు బాబాకు గొప్ప భక్తుడు. అతడుఇ ఖాందేషులోని నందురుబారు లో మామలతదారుగా నుండెను. అతనికి పండరీపురమునకు బదలీ జరిగేను. సాయిబాబా యందు అతనికిగల భక్తియను ఫలమానాటికి పండెను. పండరీపురమును భూలోకవైకుంఠమనెదరు. అట్టి స్థలమునకు బదిలీ యగుటచే నాతడు గొప్ప ధన్యుడు . నానాసాహెబ్ వెంటనే ండరీపురము పోయి ఉద్యోగములో ప్రవేశించవలసి యుండేను. కాన శిరిడీ ఉత్తరము వ్రాయకనే పండరీపురము పోవలెనని బయలుదేరేను. శిరిడీ హఠాత్తుగా పోయి తన విఠోబాయగు బాబాను దర్శించి పండరి పోవలెననుకొనెను. నానాసాహెబ్ శిరిడీ కి వచ్చు నన్న సంగతి యెవరికితెలియదు.కాని బాబా సర్వజ్ఞుడగుటచే గ్రహించెను. నానాసాహెబ్ నీమగాం చేరుసరికి శిరిడి మసీదులో కలకలము కలిగెను. బాబా మసీదులో కూర్చుండి మహాళ్సాపతి, అప్పశిందే, కాశిరాములఒత మాట్లాడుచుంను. వెంటనే బాబా యిట్లనియెను."మన నలుగురము కలిసి భజన చేసేదము పండరీ ద్వారములు తెరచినారు. కనుక ఆనందముగా పాడెదము లెండు" అందరు కలిసి పాడదొడంగిరి. ఆ పాట భావమేమన, "నేను పండరీ పోవలెను. నె నక్కడ నివసించవలేను. అది నా దైవము యొక్క భవనము".
బాబా పాడుచుండెను. భక్తులందరు బాబానునుగమనించిరి. కొద్దిసేపటికి నానా కుటుంబంతో వచ్చి బాబా పాదములకు సాష్టాంగ నమస్కారము చేసి బాబాను పండరీపురము వచ్చి వారితోకలిసి యక్కడుండమని వేడుకొ నియెను. ఈ బతిమాలుట కవసరము లేకుండెను. ఏలన బాబా ఇప్పటికే పండరీ పోవలెను. అచ్చట నుండవలెనను భావమును వెలిబుచ్చుచుడెనని తక్కిన భక్తులు చెప్పిరి. ఇది విని నానా మనస్సు కరిగి బాబా పాదములపై బడెను. బాబా యొక్క ఆజ్ఞను పొంది ఊదిప్రసాదమును గ్రహించి , ఆశీర్వాదమును పొంది నానాసాహెబ్ పండరికి పోయెను . ఇట్టి బాబా లీలల కంతులేదు.

ఓం శ్రీ నమో సాయినాధాయ

శాంతిః శాంతిః శాంతిః

ఏడవ అధ్యాయము .

సంపూర్ణము